www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విశాఖపట్నం సిటీ



ఈవీఎం, వీవీప్యాట్‌లను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

విశాఖపట్నం, మే 4 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఇందుకోసం ... మిగతా 2వ పేజీలో

నేటి నుంచి ఉద్యోగుల ఓటింగ్ -2లో

అనుకున్నదొక్కటి...!

ప్రభుత్వంలో విలీనంపై ఆర్టీసీ ఉద్యోగుల నిట్టూర్పు

- లాభం కంటే నష్టమే ఎక్కువ
- సంజీవిని లాంటి మెడిక్లెయిమ్ రద్దు
- వైసీపీ హయాంలో కొత్తబస్సుల కొనుగోలుకీ బడ్జెట్ నిల్
- ఖాళీల భర్తీకీ లభించని గ్రీన్‌సిగ్నల్
- 3,600 డ్రైవర్ పోస్టుల భర్తీ ప్రతిపాదన బుట్టదాఖలు
- మెడికల్ అన్‌ఫిట్ అయితే ప్రత్యామ్నాయం కరవు
- సర్కారు తీరుపై ఆర్టీసీ ఉద్యోగులు/కార్మికుల్లో అసంతృప్తి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

కార్పొరేషన్‌గా ఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రయోజనాలు దక్కుతాయని సంబరపడిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు నిరాశే ఎదురైంది. కొత్తగా ఒకటి, రెండు ప్రయోజనాలు మినహా ఉన్న వాటిలో పీకేసినవే ఎక్కువ కావడంతో ఎటూ పాలుపోని స్థితిలో దిక్కులు చూడాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పొరేషన్‌గా ఆర్టీసీ కార్యకలాపాలు సాగిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత 62 వేల మంది ఉద్యోగులతో ఉన్న ఆర్టీసీని అధికారంలోకి వస్తే ప్రభుత్వంలో విలీనం చేస్తామని పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో తమ తలరాతలు మారిపోతాయని భావించిన ఆర్టీసీ కార్మికులు గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలిపారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ ఒత్తిడి చేశారు. ఈ మేరకు 2022లో ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనమైంది. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులతోపాటే పీఆర్సీని వర్తింపజేయడంతో ఉద్యోగులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ప్రతి ఆరేళ్లకు ఒకసారి పదోన్నతి లభించకపోతే ఏఏఎస్ఎల్ కింద ఒక ఇంక్రిమెంట్ పొందే అవకాశం అందుబాటులోకి వచ్చిందని సంబరపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలుచేస్తామని వైసీపీ హామీ ఇచ్చినందున ఆ సదుపాయం తమకు కూడా దక్కుతుందనుకున్నారు. తీరా ప్రభుత్వం చేతులెత్తేయడంతో నీరుగారిపోయారు.



కోల్పోయినవే ఎక్కువ...

ఇదిలావుంటే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంలో అప్పటివరకూ పొందిన ప్రయోజనాల్లో చాలావాటిని కోల్పోయామని ఉద్యోగులు, కార్మికులు వాపోతున్నారు. కార్పొరేషన్‌గా ఉండగా ఉద్యోగి/కార్మికుడు అనారోగ్యానికి గురైనా, వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందినా, శస్త్రచికిత్స అవసరమైనా సంస్థ రూ.కోటి వరకూ భరించేది. అయితే ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఆ సదుపాయాన్ని కోల్పోయామంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలవుతోంది. ఉద్యోగులు ప్రతినెలా రూ.250 చొప్పున చెల్లిస్తే ప్రభుత్వమే వైద్య ఖర్చులను భరిస్తుంది. అయితే ప్రస్తుతం ఈహెచ్ఎస్ కింద కేవలం దంతాలు, కంటిచూపునకు సంబంధించిన వైద్యంమాత్రమే అందుతోందంటున్నారు. అది కూడా కొన్ని ఆస్పత్రులకే పరిమితం చేయడంతో సరైన వైద్యం అందడం లేదని ఆర్టీసీ ఉద్యోగులు వాపోతున్నారు.

కొత్తబస్సుల్లేవు...

గతంలో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రభుత్వాలు ఏటా రూ.200 కోట్లు వరకూ కేటాయించేవి. వైసీపీ ... మిగతా 2వ పేజీలో



ఎలమంచిలి సభలో ప్రసంగిస్తున్న బాలకృష్ణ

జగనాసుర పాలనను అంతమొందించండి

ఓటు అనే ఆయుధం ఉపయోగించండి

- నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పిలుపు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి నిల్
- రైతులను, నిరుద్యోగులను మోసం చేశారు
- ఎస్సీ, ఎస్టీలకు పథకాలను రద్దు చేశారు
- వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి
- ఎలమంచిలి, కొత్తకోటల్లో రోడ్డు షో
- అడుగడుగునా ప్రజల ఘన స్వాగతం

రావికమతం/ఎలమంచిలి, మే 4:

రాష్ట్రంలో జగనాసుర పాలనను ఓటు అనే ఆయుధంతో అంతమొందించాలని ప్రజలకు నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆయన అనకాపల్లి జిల్లా ఎలమంచిలి, రావికమతం మండలం కొత్తకోట గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. బాలకృష్ణకు అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పెద్దఎత్తున పూల వర్షం కురిపించారు. జై బాలయ్య, జై చంద్రబాబు, జై టీడీపీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజా ధనాన్ని దోచుకున్నారన్నారు. ఈ రావణ జగనాసురుడిని ఈ ఎన్నికల్లో ఓటు ఆయుధంతో అంతమొందించకుంటే ... మిగతా 2వ పేజీలో



తారువలో సీఎం రమేశ్‌ను అడ్డుకుంటున్న వైసీపీ కార్యకర్తలు

వైసీపీ దౌర్జన్యకాండ

డిప్యూటీ సీఎం బూడి స్వగ్రామం తారువలో ఉద్రిక్తత

- జెండా ఎగురవేసినందుకు బీజేపీ కార్యకర్తపై ముత్యాలనాయుడు అనుచరుల దాడి
- పరామర్శించడానికి వచ్చిన బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌పై కూడా ప్రతాపం
- వాహనాన్ని ధ్వంసం చేసి వీరంగం
- బాధితులపైనే తిరిగి పోలీసులకు ఫిర్యాదు
- పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సీఎం రమేశ్ ఆరోపణ



తోపులాటలో సీఎం రమేశ్ చొక్కా చిరిగిపోయిన దృశ్యం

- భారీగా పోలీసుల మోహరింపు

దేవరాపల్లి, మే 4: డిప్యూటీ సీఎం, వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు స్వగ్రామమైన మండలంలోని తారువలో శనివారం వైసీపీ నాయకులు చెలరేగిపోయారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ నాయకులపై దాడి చేశారు. కార్యకర్తను పరామర్శించేందుకు వచ్చిన సీఎం రమేశ్‌పై కూడా బూడి ముత్యాలనాయుడు వర్గీయులు దాడికి తెగబడడం, ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడం ఉద్రిక్తతకు దారితీసింది.

తారువలో శనివారం కూటమి ఎంపీ అభ్యర్థికి మద్దతుగా జెండా ఎగురవేసేందుకు యత్నించిన బీజేపీ కార్యకర్త గంగాధర్ (ముత్యాలనాయుడు బావమరిది)తో పాటు మరో ముగ్గురిపై బూడి ముత్యాలనాయుడు వర్గీయులు దాడి చేయడమే కాకుండా వారిపై తిరిగి దేవరాపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము ఎన్నికల ప్రచారం చేస్తుంటే తమపైనే బూడి వర్గీయులు దాడి చేసి ... మిగతా 2వ పేజీలో

ఓట్ల కొనుగోలుకు వైసీపీ యత్నాలు!

- అధిష్ఠానం నుంచి అభ్యర్థులకు చేరిన భారీ నిల్వలు?
- వార్డు స్థాయికి తరలింపుపై మల్లగుల్లాలు
- ఎన్నికల అధికారులు, ప్రత్యర్థి పార్టీల నిఘాతో బెంబేలు
- ఎంవీవీ కార్యాలయంలో తనిఖీల నేపథ్యంలో ఉలికిపాటు
- నగదు తరలింపునకు రహస్య మార్గాలపై అన్వేషణ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల్లో ఎలా అయినా గెలవాలని వైసీపీ విశ్వప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే తాయిలాలతో ఓటర్లను ప్రలోభపెడుతోంది. దీనికితోడు పోలింగ్‌కు ఒకరోజు ముందు ప్రతి ఓటరుకు నగదు పంపిణీ చేసేందుకు పక్కాగా స్కెచ్ వేస్తోంది. ఈ మేరకు ప్రతి అభ్యర్థికీ పార్టీ అధిష్ఠానం నుంచి భారీగా నగదు చేరిందని సమాచారం. ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను తగ్గించుకునేందుకు డబ్బును విచ్చలవిడిగా వినియోగించాలని వ్యూహరచన చేస్తున్నట్టు సమాచారం.

జిల్లాలోని వైసీపీ అభ్యర్థులందరికీ పార్టీ అధిష్ఠానం ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు భారీగా నగదు పంపిందని విశ్వసనీయ సమాచారం. ఇలా అభ్యర్థులకు చేరిన నగదును వార్డు స్థాయిలోని నేతలకు చేరవేసి, అక్కడి నుంచి ఓటర్లకు పంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే పోలీసులు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌తోపాటు ప్రత్యర్థి పార్టీల నిఘా పెరగడంతో నగదు ఎలా తరలించాలనే దానిపై వైసీపీ నేతలు,అభ్యర్థులు తర్జనభర్జన పడుతున్నారని తెలిసింది.

షెడ్యూల్‌కు ముందే చేరిన నగదు

పోటీలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు వైసీపీ



అధిష్ఠానం ఎన్నికల షెడ్యూలు విడుదలకు ముందే జిల్లాల వారీగా డబ్బు సిద్ధం చేసినట్టు ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తమ పార్టీ నుంచి పోటీకి దిగుతున్న అభ్యర్థులందరికీ జిల్లాల్లో భద్రపరిచిన డబ్బును అప్పగించారని ప్రచారం జరుగుతోంది. ఈ మొత్తాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా పంపిణీచేసి పోలింగ్‌కు ఒకటి, రెండు రోజులు ముందు మాత్రమే ఓటర్లకు అందించేలా పార్టీ నుంచి ప్రతి అభ్యర్థికీ స్పష్టమైన ఆదేశాలు అందినట్టు సమాచారం.

వార్డులకు తరలింపుపై మీనమేషాలు

అధిష్ఠానం నుంచి వచ్చిన డబ్బును వార్డు, అక్కడి నుంచి పోలింగ్ బూత్‌స్థాయికి తరలించేందుకు వైసీపీ అభ్యర్థులు సమాయత్తమవుతున్నారు. కొంతమంది ఇప్పటికే డబ్బులు పంచుతుండడం, ప్రచారసభల పేరుతో భారీగా ఖర్చు చేస్తుండడంతో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు, నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో అన్ని పార్టీల అభ్యర్థుల కదలికలు, కార్యాలయాలు, ఇళ్లపైన ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు నిఘా పెంచారు. తాజాగా తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కార్యాలయంలో శుక్రవారం రాత్రి సోదాలు చేయడం మిగిలిన వైసీపీ అభ్యర్థులను కలవరపాటుకు గురిచేసింది. ఇప్పటికే డబ్బును రహస్య స్థావరాల్లో భద్రంగా దాచి ఉంచినప్పటికీ, ఆ మొత్తాన్ని వార్డు స్థాయికి ఎలా తరలించాలనే దానిపై వారిలో ఆందోళన నెలకొందని చెబుతున్నారు. ప్రతి వార్డులో నాలుగైదు చోట్లకు నగదు తరలించి, తర్వాత ఓటర్ల సంఖ్య ఆధారంగా ఓటుకు రూ.1,000 నుంచి రూ.2,000 వరకూ అందించేలా ... మిగతా 2వ పేజీలో

దాడులపై గోప్యత!

- ఎంపీ ఎంవీవీ ఇంట్లో తెల్లవారుజాము వరకు సోదాలు
- వివరాలు వెల్లడించని అధికారులు
- చీరలు, టీషర్టులు, 1000 ఆటో డ్రైవర్ల యూని ఫాం, రూ.30 వేల నగదు, మూడు వాచీలు స్వాధీనం చేసుకున్నట్టు వివరించిన పోలీసులు



శనివారం తెల్లవారుజామున ఎంవీవీఇంటి నుంచి బయటకు వస్తున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

విశాఖపట్నం/పెదవాల్తేర్, మే 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ తూర్పు వైసీపీ అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంట్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకూ సోదాలు జరిపిన అధికారులు వివరాలను వెల్లడించడంలో మాత్రం గోప్యత పాటిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సంఘానికి చెందిన సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు మేరకు లాసన్స్‌బే కాలనీలోని ఎంవీవీ ఇంట్లో శుక్రవారం రాత్రి 7.40 గంటల నుంచి శనివారం తెల్లవారుజాము సుమారు 2.30 గంటల వరకు మూడు ఫ్లయింగ్ బృందాలు తనిఖీలు చేశాయి. ఈ దాడుల్లో పట్టుకున్న వస్తువులు, నగదుపై ఎంవీవీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ... మిగతా 2వ పేజీలో

హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు



ఆపరేషన్స్ ప్రారంభంకాని గంగవరం పోర్టు

- స్టీల్‌ప్లాంటుకు బొగ్గు సరఫరా చేయని అదానీ పోర్టు
- కార్మికులతో చర్చల పేరుతో కాలయాపన

విశాఖపట్నం, మే 4 (ఆంధ్రజ్యోతి):

అదానీ గంగవరం పోర్టు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తోంది. నిర్వాసిత కార్మికుల సమ్మె అనే చిన్న కారణం చూపించి పోర్టులో గత 20 రోజులకుపైగా ఆపరేషన్లు నిలిపివేసింది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు ఇక్కడి నుంచి కన్వేయర్ బెల్ట్ ద్వారా వెళ్లాల్సిన ముడి పదార్థాలన్నీ ఆగిపోయాయి. దాంతో అక్కడ ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు అధికారుల సంఘం హైకోర్టును ఆశ్రయించగా, జాతీయ సంపద అయిన స్టీల్ ప్లాంటుకు ఇబ్బందులు సృష్టించవద్దని, అంతా సమన్వయంతో పనిచేసి తక్షణమే బొగ్గు, ఇతర ముడి పదార్థాలు సరఫరా చేయాలని పోర్టు యాజమాన్యాన్ని, విశాఖ జిల్లా యంత్రాంగాన్ని, సమ్మె చేస్తున్న కార్మికులను శుక్రవారం ఆదేశించింది. దీంతో శనివారం నుంచి పోర్టులో పనులకు వెళతామని నిర్వాసిత కార్మికులు వెల్లడించారు. శనివారం ఉదయం పలువురు ఉద్యోగులు విధులకు హాజరవుతామని పోర్టు ఉన్నతాధికారులకు సమాచారం పంపితే, తామే కబురు చేస్తామని అంతవరకూ రావద్దని చెప్పినట్టు తెలిసింది. అలాగే నిర్వాసిత కార్మికులను విధుల్లోకి పిలవకుండా చర్చలకు ఆహ్వానించింది. ఈ పరిణామానికి బిత్తరపోయిన కార్మికులు సమావేశం ఏర్పాటు చేసుకొని, తమతో ఏ చర్చలు జరపాలన్నా...కలెక్టర్ లేదా సిటీ పోలీస్ కమిషనర్ మధ్యవర్తిగా ఉండాలని, యాజమాన్యం మాటలను తాము నమ్మలేమని తెలియజేశారు. దాంతో ఆ విధంగానే చర్చలకు ఏర్పాటు ... మిగతా 2వ పేజీలో

ఇది అదానీ కుట్ర



విశాఖపట్నం స్టీల్ ప్లాంటును నష్టాల్లోకి నెట్టి అతి తక్కువ ధరకు తీసుకోవాలనే కుట్రలో భాగంగానే అదానీ యాజమాన్యం ఇలా చేస్తోంది. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను సైతం పక్కనపెట్టింది. కార్మికులను పిలిచే వరకు విధులకు రావద్దని చెబుతోంది. గత 18 రోజులుగా ఇంత నష్టం జరుగుతున్న కేంద్ర స్టీల్ మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోలేదు. కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా జోక్యం చేసుకొని తక్షణమే మెటీరియల్ అందేలా అదానీని కోరాలని డిమాండ్ చేస్తున్నాం. ఇసుక, మాంగనీస్, క్వార్ట్జ్ సరఫరా ఎలాగూ ఏపీ ప్రభుత్వం ఆపేసింది. కనీసం ఈ పని అయినా చేయాలి.

– అయోధ్యరామ్, ఉక్కు పరిరక్షణ కమిటీ

స్టీల్‌ప్లాంట్ అంశంపై వైసీపీ డ్రామాలు: జనసేన



మాట్లాడుతున్న మూర్తి యాదవ్

మహారాణిపేట, మే 4: విశాఖలో వైసీపీకి ఓటమి క ని పించటంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఆ పార్టీ నేతలు కొత్త నాటకాలు ప్రారంభించారని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లుగా మంత్రులు స్టీల్‌ప్లాంట్‌పై లేఖలు రాసి చేతులు దులుపుకుందన్నారు ఎన్నికల ముందు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రాజీనామా చేస్తానని అంటున్నారని, ప్రధాని మంత్రి హామీ ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటానని కొత్త డ్రామాలు మొదలు పెట్టారన్నారు. ప్రధానికి సవాలు విసిరేస్థాయి గుడివాడకు లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ను గతంలో చంద్రబాబు, దివంగత మాజీ ప్రధాని వా జ్‌పాయ్ కాపాడారని తెలిపారు. అమర్‌నాథ్ గాజువాకలో వైసీపీ తరపున పోటీచేస్తు అక్కడ పరిశ్రమల నుంచి ఎన్నికల కోసం డబ్బులు దండు కున్నా రన్నారు. నాయకులు బైరెడ్డి పోతన రెడ్డి , కే నాగలక్ష్మి పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులతో శ్రీభరత్ భేటీ

జగదాంబ కూడలి, మే 4: సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు నగర టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9గంటలకు విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ వారితో భేటీ కానున్నారు. నగరానికి చెందిన సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానుల సంఘం ప్రతినిధులు, వేగిరాధా కృష్ణ, డి.సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు, తగరపువలస కు చెందిన ఎం.శ్రీనివాస్(పులి) టర్నర్ చౌల్ట్రీ వద్ద కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. శ్రీభరత్‌తోసమావేశానికిఅభిమానులు రావాలని కోరారు.



రెడ్డికంచరపాలెం ప్రచారంలో పాల్గొన్న విష్ణుకుమార్‌రాజు



మాధవధార తెన్నేటినగర్‌లో కరపత్రాలందిస్తున్న శ్యామల, వార్డుల నాయకులు

కూటమి విజయంతోనే ప్రజా సంక్షేమం

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

మర్రిపాలెం, మే 4: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన అందించే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉత్తర ని యోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు ఓటర్లను కోరారు. శనివారం మర్రిపాలెంలోని పలుకాలనీల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మర్రిపాలెం, మహరాణివీధి, జ్యోతి నగర్, గవరవీధిల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. కమలం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఉద్యోగాలులేక యువత నష్టపోయారన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంతో ఉన్న కూటమి అభ్యర్థులను విజ్ఞతతో ఆలోచించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్తీక్‌కుట్టా, జనసేన నా యకులు రఘు, బీజేపీ నాయకులు ఆదిబాబు, నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకులు పాల్గొన్నారు.

కంచరపాలెం: ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.జీవీఎంసీ 54వార్డు పరిధి సన్ రైజ్ క్లబ్ వివేకానందవీధి, దేవేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తనకు అవకాశం కల్పిస్తే నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాన న్నారు. చేస్తానన్నారు. వైసీపీని గెలిస్తే అరాచకాలుకు హద్దు లేకుండా పోతుందన్నారు.కార్యక్రమంలో కుట్టాకార్తీక్, పెంటకోట త్రినాధరావు, ఆర్.రాంబాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాధవధార/ మురళీనగర్: విష్ణుకుమార్ రాజుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కుమార్తె శ్యామల దీపిక ప్రజలను అభ్యర్ధించారు. 51వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రస్తుత అధికార వైసీపీ పాలనలో విఫలమైందన్నారు. బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు అల్లుడు సునీల్ పేర్కొన్నారు. 50వవార్డులో టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్



ఆఫీషియల్ వాసులను జనసేనలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు జనం సిద్ధం

» 'మన పోరాటం' ఆడియో ఆవిష్కరణలో వంశీకృష్ణ శ్రీనివాస్

అక్కయ్యపాలెం, మే 4: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై విసిగిపోయిన ప్రజలు ఆయనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ రూపొందించిన మన పోరాటం పేరిట ఆడియో సీడీని వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం దొండపర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకపాలనపై బీవీ రామ్ చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మద్య నిషేధం అమలు చేస్తామని మాటతప్పారని, ఈస్థితిలో ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ ఆడియో సీడీని రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, వార్డు టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, వి.వంశీ, సురేష్‌బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాణిపేట: కలెక్టరేట్ జంక్షన్ సమీప ప్రాంతం అఫీషియల్ కాలనీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరారు. శనివారం కాలనీకి చెందిన కార్యదర్శి ఆళ్ల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వేణుగోపాల్ తదితరులతోపాటు పలువురు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

పూర్ణామార్కెట్: గ్రేటర్ 38 వార్డుకు చెందిన వైసీపీకి చెందిన మైలపల్లి సతీష్, కొమ్మెజు దేవి, పి.అనూష, సూరాడ పద్మ వంశీకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

అల్లిపురం: జీవీఎంసీ 34వ వార్డు అచ్చియ్యమ్మపేటకు చెందిన అధిక సంఖ్యలో ముస్లిం కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం కుటుంబాల అభివృద్ధికి అన్నివిధాల తోడ్పాటు అందిస్తానని వంశీకృష్ణ హామీ ఇచ్చారు. వంశీకృష్ణ జ్ఞానాపురంలోని పునీతపేతురు దేవాలయం కార్యాలయం వద్ద సేవకులతో ఆత్మీయసమావేశం నిర్వహించారు. ముందుగా విచారణ గురువులు ఫాదర్ జ్ఞానప్రకాశ్ వంశీకృష్ణకు ఆశీర్వచనాలందించారు. పీపీసీ అధ్యక్షుడు ఎం.రాజేష్, బీ జేపీ అధ్యక్షులు ఐతి మధుబాబు, అంతోని శేఖర్, వంకా సంజీవరావు, ఐతి రవిపాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

మాధవధార, మే 4 ; ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పేర్కొన్నారు. శనివారం నార్త్ నియోజకవర్గంలోని 49వవార్డు బర్మాక్యాంపు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. 49వవార్డు పార్టీ శ్రేణులు, యువజన విభాగం, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు ఉన్నారు.



బర్మా కాలనీలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేకే రాజు

సీతమ్మధార: స్థానిక వైసీపీ కార్యాలయంలో 26వ వార్డు చిన్నూరు, లలిత నగర్, రామకృష్ణ నగర్‌కు చెందిన పలువురు టీడీపీ, జనసేనకు చెందిన యూత్ నాయకులు వార్డు వైసీపీ నాయకుడు బొడ్డేటికిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయిన వారిలో సస్పెన్స్ భాయ్స్, మెగా బాయ్స్, కేజీఎస్ యూత్ బాయ్స్ అసోసియేషన్లకు చెందిన పవన్, అరుణ్, సారధి, ఇషాక్, వెంకట సూరి, తరుణ్, శ్రీను, విజయ్ లోకేష్, మాదేశ్, వంశీ, శంకర్, శ్రీను తదితరులు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆళ్ల శివ గణేష్, సునీల్ పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం: క్రీడలు అభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన స్పోర్ట్స్ మీట్‌కు రాజు హాజరయ్యారు. ఈ మేరకు ఆయన కోచ్‌లను, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను రూ. 16.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవీ రవిరాజు, బులుసు జగదీష్, బాక్సర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురి చేరిక

తాటిచెట్లపాలెంలో కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో తారకరామనగర్, సంతోషిమాత కాలనీ, రామచంద్రానగర్, లక్ష్మీనారాయణపురం-2 ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో కొప్పిశెట్టి రమణ, రావూరి రాంబాబు, మైలపల్లి హరి, ఇప్పిలి జనార్ధన, కాయల అప్పలరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పైడి రమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, సీనియర్ నాయకుడు హరిపట్నాయక్ పాల్గొన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 55వార్డు దర్మానగర్‌లో మైనార్టీల సంఘ సెక్రటరీ జామి కరుణ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన వారిని కె.కె.రాజు ఆహ్వానించారు. కార్పొరేటర్ శశికళ, కె.పి.రత్నాకర్ పాల్గొన్నారు.

అనుకున్నదొక్కటి...!

... మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల మంజూరు నిలిచిపోయింది. దీంతో కొత్త బస్సులు కొనుగోలుకు అవకాశం లేక ప్రైవేటు బస్సులను అద్దెకు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు గగ్గోలు పెడుతున్నారు.

ఖాళీల భర్తీపై నిర్లక్ష్యం

రాష్ట్ర విభజన నాటికి ఆర్టీసీలో 62 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, సంస్థ ప్రభుత్వంలో విలీనం అయ్యే సమయానికి ఆ సంఖ్య 52 వేలకు, ప్రస్తుతం 48 వేలకు తగ్గిపోయిందని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శిస్తున్నారు. టీడీపీ హయాంలో 3,600 డ్రైవర్ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను సిద్ధం చేశారని, వైసీపీ వచ్చిన తరువాత దానిపై కదలిక లేదని నిట్టూరుస్తున్నారు. పైగా ఆర్టీసీ బస్సుల కొనుగోలుకుబడ్జెట్ కేటాయింపులు నిలిపివేసి, అద్దె బస్సుల సంఖ్యపెంచడం ద్వారా ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఉద్యోగులు, కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వంలోని ఇతర శాఖలతో పోల్చితే ఆర్టీసీలోనే ఉద్యోగుల మరణాలు ఎక్కువని, ప్రతి నెలా సగటున 26 నుంచి 29 మంది వివిధ కారణాలతో మృత్యువాతపడుతున్నారన్నారు. కేన్సర్, పక్షవాతం, అంగవైకల్యం వంటి వాటికి గురైనవారికి మాత్రమే కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించి, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఉద్యోగ సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. అనారోగ్య కారణాలతో డ్రైవర్, మెకానిక్ వంటి ఉద్యోగాలకు అన్‌ఫిట్‌గా మారుతున్నారని, అలాంటివారు రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది ఉన్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు

... మొదటి పేజీ తరువాయి

చేస్తామని పోర్టు ప్రతినిధులు వారికి తెలిపారు. ఈ చర్చలతోనే శనివారం అంతా గడిచిపోయింది. స్టీల్‌ప్లాంటుకు తక్షణం సాయం అందించే విషయంలో పోర్టు యాజమాన్యం తగు రీతిలో స్పందించకుండా జాప్యం చేయడంపై ఉక్కు వర్గాలు మండిపడుతున్నాయి.

రూ.650 కోట్ల ముడి పదార్థాలు మూలుగుతున్నాయి

అదానీ గంగవరం పోర్టులో స్టీల్‌ప్లాంటుకు చెందిన కోల్, లైమ్‌స్టోన్ 2.6 లక్షల టన్నులు ఉన్నాయి. వాటిని ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెరికా, గల్ఫ్ దేశాల నుంచి దఫదఫాలుగా దిగుమతి చేసుకున్నారు. వాటి విలువ రూ.650 కోట్లు. ఇవన్నీ పోర్టులో ఉండిపోవడం వల్ల ప్లాంటుకు ముడి పదార్థాల కొరత ఏర్పడి స్టీల్ ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. రోజుకు 20 వేల టన్నుల ఉత్పత్తి జరగాల్సి ఉండగా ఇప్పుడు కేవలం 3 వేల టన్నులే వస్తోంది. దీనివల్ల స్టీల్‌ప్లాంటు కు భారీ నష్టాలు రానున్నాయి.

ఓట్ల కొనుగోలుకు వైసీపీ యత్నాలు!

..... మొదటి పేజీ తరువాయి

ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తోంది.

రహస్య మార్గాలపై అన్వేషణ

ఎన్నికల అధికారులు, ప్రత్యర్థి పార్టీల నిఘా నేపథ్యంలో వార్డులకు డబ్బును రహస్యంగా తరలించే మార్గాలను అన్వేషించే పనిలో అధికార పార్టీ అభ్యర్థులు ఉన్నారంటున్నారు. ఈ విషయం మూడో వ్యక్తికి తెలిస్తే ప్రత్యర్థులకు లీక్ చేస్తారనే భయంతో అత్యంత నమ్మకస్తులైన ఒకరిద్దరితో మాత్రమే చర్చిస్తున్నారని వైసీపీలోని ముఖ్యనేతలే పేర్కొనడం పరిస్థితికి అద్దం పడుతోంది.

ఓటింగ్ శాతం పెరగాలి: లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 4: విద్యావంతులంతా పోలింగ్ రోజు పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని జైభారత్ పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్‌లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

నేటి నుంచి ఉద్యోగుల ఓటింగ్

» పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఏయూలో ఫెసిలిటేషన్ సెంటర్లు

విశాఖపట్నం, మే 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగు లు ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేయనున్నారు. ఇందుకోసం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టరు ఎ.మల్లికార్జున ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల ఐదు, ఆరోతేదీల్లో పీవోలు, ఏపీవోలు, ఏడోతేదీన ఓపీవోలకు ఏయూ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి, విశాఖ తూర్పు, దక్షిణ నియోజకవర్గాలకు తెలుగు మీడియం, విశాఖ ఉత్తర, విశాఖ పశ్చిమ, గాజువాక, పెందుర్తి నియోజకవర్గాలకు ఇంగ్లీష్ మీడియం స్కూలులో కేంద్రాలుంటాయన్నారు. ఇతర జిల్లాల ఉద్యోగులకు ఈనెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఏయూ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మొదటి అంతస్తులో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. విశాఖలో ఓటు హక్కున్న పోలీసులు సంబంధిత ఆర్వో కార్యాలయంలో ఈనెల ఏడో తేదీన ఓటు వేయవచ్చున న్నారు. ఏయూ పాఠశాలల్లో జిల్లాకు చెందిన ఆర్టీసీ ఉద్యో గులు, ఇతర జిల్లాల్లో ఓటు హక్కుండి, ఇక్కడ పని చేస్తున్న పోలీసులకు ఈనెల ఏడో తేదీన, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు న్న గ్రేహౌండ్స్ పోలీసులు ఆదివారం నుంచి ఈనెల ఎనిమిదో తేదీ వరకు, జిల్లాలో ఓటు హక్కున్న గ్రేహౌండ్స్ పోలీసులు ఏడు, ఎనిమిది తేదీలలో, 16వ బెటాలియన్ పోలీసులు ఈనెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఓటు హక్కు వినియోగిం చుకోవాలన్నారు. రెండోవిడత ర్యాండమైజేషన్ పూర్తైన ఉద్యోగులకు ఆదివారం నుంచి శిక్షణ ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకోవాలన్నారు. శిక్షణ కేంద్రాల నుంచి ఫెసిలిటేషన్ సెంట ర్లకు ఉద్యోగులను బస్సుల్లో తీసుకువెళ్తామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల సమాచారం తెలిసేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేశామని, సహాయకుల్ని కూడా నియమించామన్నారు. ప్రతి ఉద్యోగీ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

... మొదటి పేజీ తరువాయి

సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సూచించారు. శనివారం నగరానికి వచ్చిన ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. ఈ క్రమంలో న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులంతా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవో, ఏపీవోలకు ఈవీఎంల వినియోగంపై అందించిన శిక్షణపై ఆరా తీశారు. ఈవీఎంలలో పేర్లు, గుర్తులు లోడ్ చేసే విధానం, వీవీ ప్యాట్ల ద్వారా స్లిప్పులు వస్తున్న తీరును పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఒకటికి, రెండుసార్లు తనిఖీ చేయాలన్నారు. ఉద్యోగులు ఓట్లు వేసేందుకు అనువుగా ఏయూ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల పరిధిలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామా తెలిసేలా సైన్ బోర్డుల ఏర్పాటుపై జీవీఎంసీ ఏడీసీ విశ్వనాథన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ మల్లికార్జున, జేసీ మయూర్ అశోక్‌లతో కలిసి పరిశీలించారు.

వైసీపీ దౌర్జన్యకాండ

... మొదటి పేజీ తరువాయి

తమ ఇంటిని ధ్వంసం చేసి తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని బాధితుడు గంగాధర్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు అండగా వ్యవహరిస్తున్నారని, దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ దశలో పోలీసుల తీరుకు వ్యతిరేకంగా కూటమి కార్యకర్తలు పెద్దఎత్తున స్టేషన్ వద్దకు చేరుకోవడం, గంగాధర్‌కు మద్దతుగా బూడి ముత్యాలనాయుడు కుమారుడు, స్వతంత్ర అభ్యర్థి రవికుమార్, దేవరాపల్లి ఎంపీపీ భర్త కిలపర్తి భాస్కర్ తదితరులు ఆందోళనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

పరామర్శకు వెళ్లిన సీఎం రమేష్‌పై దాడితో నిరసన

దాడికి గురైన గంగాధర్‌కు బాసటగా నిలవడంతో పాటు బూడి వర్గీయుల దాడిలో ధ్వంసమైన అతని ఇంటిని పరిశీలించేందుకు బూడి మొదటి భార్య కుమారుడు రవికుమార్‌లతో కలిసితారువ వెళ్లిన సీఎం రమేశ్‌పై బూడి వర్గీయులు దాడి చేసి, వాహనాన్ని ధ్వంసం చేయడం కలకలం రేపింది. ఈ దశలో పోలీసులు బలవంతంగా సీఎం రమేశ్‌ను పోలీసు వాహనంలో తారువ నుంచి స్టేషన్‌కు తీసుకువెళ్లేందుకు యత్నించారు. అయితే సీఎం రమేశ్ ఉన్న వాహనాన్ని కదలనీయకుండా బూడి వర్గీయులు అడ్డుకోవడంతో పాటు జీపును ధ్వంసం చేశారు.

బూడి వర్గీయుల తీరుపై నిరసన

బీజేపీ కార్యకర్త గంగాధర్, సీఎం రమేశ్‌పై బూడి వర్గీయుల దాడులు, ఆపై సీఎం రమేశ్ వాహనం ధ్వంసం తదితర ఘటనలతో తారువతో పాటు మండల కేంద్రమైన దేవరాపల్లిలో ఉద్రిక్తత నెలకొంది. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలను నిరసిస్తూ కూటమి కార్యకర్తలు ఆందోళన చేశారు. డిప్యూటీ సీఎం ఇలాకాలో చోటుచేసుకున్న ఈ సంఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. కాగా ఈ వ్యవహారానికి సంబంధించి పోలీసులు సీఎం రమేశ్‌ను శనివారం రాత్రి దేవరాపల్లి నుంచి పంపించి వేసినప్పటికీ, బూడి వర్గీయుల చేతిలో దాడికి గురైన వారిపైనే కేసులు నమోదు చేయడానికి యత్నించడాన్ని కూటమి నేతలు తప్పుపడుతున్నారు. ఈ వివాదంలో పోలీసులు ఏకపక్షంగా డిప్యూటీ సీఎంకు మద్దతుగా నిలవడాన్ని సీఎం రమేశ్ తప్పుబట్టారు. వివాదాల నేపథ్యంలో దేవరాపల్లి మండల కేంద్రంలో పోలీసులు భారీగా మోహరించడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం స్థానికుల్లో నెలకొంది.

జగనాసుర పాలనను అంతమొందించండి

... మొదటి పేజీ తరువాయి

తెలుగుజాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పొదుపుతో డ్వాక్రా మహిళలు ప్రపంచ ఖ్యాతి పొందేలా చంద్రబాబు తీర్చిదిద్దితే...నేడు జగన్‌రెడ్డి తెలుగు గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరిపై రూ.5 లక్షల అప్పు చేశాడన్నారు. అభివృద్ధిని విస్మరించి, ప్రతిపక్షాలపై అక్రమ కేసుల బనాయింపుతోనే ఐదేళ్ల గడిపేశారన్నారు. రైతులను, యువతను, నిరుద్యోగులను మోసం చేశారని బాలకృష్ణ ఆరోపించారు. చివరకు తల్లి, చెల్లికి కూడా అన్యాయం చేశారన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీల కోసం అమలు చేసిన 25 పథకాలను రద్దు చేశారన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలను మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు. ఏ గ్రామంలోనైనా ఒక సీసీ రోడ్డు అయినా నిర్మించారా?...అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్యకు నోచుకోకుండా చేశారన్నారు. అవన్నీ మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే సాకారం అవుతాయన్నారు. జగన్ పాలనలో ఇబ్బందులు, అక్రమ కేసులకు గురైన వారికి త్వరలో మంచి రోజులు రానున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా సీఎం రమేశ్‌ను, చోడవరం ఎమ్మెల్యేగా కేఎస్ఎన్ఎస్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, టీడీపీ నేత గూనూరు మల్లునాయుడు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కోట నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, గల్లా రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దాడులపై గోప్యత!

... 1వ పేజీ తరువాయి

మినహా పట్టుకున్న వస్తువులు, నగదుపై జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ గాని, మీడియా విభాగం గానీ అధికారికంగా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు.

ఉన్నత స్థాయి ఒత్తిడే కారణమా?

ఈ వ్యవహారంలో అధికార పార్టీ నుంచి ఉన్నతస్థాయిలో ఒత్తిళ్లు వచ్చాయనే ప్రచారం సాగుతోంది. ఎన్నికల అధికారులెవరూ ఈ విషయంపై మాట్లాడకపోవడం, ఎఫ్ఐఆర్ నమోదుచేసిన అనంతరం పోలీసులు వివరాలు వెల్లడించడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. పోలీసులు అందించిన వివరాల మేరకు...ఎంవీవీ ఇంట్లో 500 చీరలు, 400 టీషర్టులు, 1000 ఆటోడ్రైవర్ల యూనిఫాంలు, మూడు వాచీలు, రూ.30 వేల నగదు, ఎన్నికల ప్రచార సామగ్రి లభించింది. దీనికి సంబంధించి ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో ప్రదీప్ అనే ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెందిన అధికారి ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా మూడు బృందాలుగా వచ్చిన సుమారు 25 మంది సిబ్బంది ఏకంగా ఆరేడు గంటలపాటు సోదాలు నిర్వహించి కేవలం చీరలు, టీషర్టులే పట్టుకున్నారా?...అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటితోపాటు ఓటర్లకు ఇచ్చేందుకు సిద్ధం చేసిన కూపన్లు భారీగా స్వాధీనం చేసుకున్నా వాటి వివరాలు వెల్లడించలేదని స్థానికులు చెబుతున్నారు. కాగా వారం క్రితం మర్రిపాలెంలో విశాఖ దక్షిణ వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చెందిన రామబాణం కళాశాలలో స్వాధీనం చేసుకున్న రూ.67 లక్షలకు సంబంధించి పోలీసులే వివరాలు వెల్లడించారు. అధికారులు పెదవి విప్పలేదు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన దాడులకు సంబంధించి మొత్తం వివరాలను కలెక్టర్ నాలుగు రోజుల క్రితం వెల్లడించారు. కానీ పెద్దస్థాయిలో దాడులు జరిగినప్పుడు మాత్రం ఆయన మీడియాకు దూరంగా ఉంటున్నారు.



దగ్ధమవుతున్న చెత్త తరలించే క్లాప్ వాహనం

జీవీఎంసీ క్లాప్ వాహనం దగ్ధం

గోపాలపట్నం, మే 4: చెత్తను తరలించే జీవీఎంసీ క్లాప్ వాహనం దగ్ధమైన సంఘటన గోపాలపట్నం ప్రధాన రహదారిలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎన్ఏడీ జంక్షన్ నుంచి గోపాలపట్నం మీదగా డంపింగ్ యార్డుకు వెళ్తున్న క్లాప్ వాహనం మెయిన్ రోడ్డులోని రైల్వే స్టేషన్ కూడలి వద్దకు వచ్చేసరికి ఇంజన్ నుంచి మంటలు రావడాన్ని గుర్తించిన డ్రైవర్, సిబ్బంది వెంటనే వాహనాన్ని నిలిపివేసి బయటకు వచ్చారు. ఇంతలోనే ఒక్కసారిగా చెలరేగాయి. వాహన సిబ్బంది అందించిన సమాచారం మేరకు మర్రిపాలెం నుంచి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదపు చేశారు. అయితే అప్పటికే వాహనం పూర్తిగా కాలిపోయింది. కాగా పోలీసులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా దగ్ధమైన వాహనాన్ని అక్కడ నుంచి తొలగించారు.

శారదాపీఠంలో హోమాలకు శ్రీకారం



హోమాలను పర్యవేక్షిస్తున్న శారదా పీఠాధిపతి

పెందుర్తి, మే 4: లోక కల్యాణం, విశ్వశాంతి, దేశ ప్రజల సుభిక్షాన్ని ఆకాంక్షిస్తూ చినముషిడివాడలోని శారదాపీఠంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న హోమాలకు శనివారం శ్రీకారం చుట్టారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పర్యవేక్షణలో ఇక్కడి యాగశాలలో రాజశ్యామల, వనదుర్గ, సుదర్శన, నారసింహ హోమాలు నిర్వహించారు. రుత్వికులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా హోమాలు జరిపారు. ముందుగా పీఠం అధిష్ఠాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి పూజలు చేశారు.

'గాజువాక'లో 152 మందికి హోమ్ ఓటింగ్

గాజువాక, మే 4: గాజువాక నియోజకవర్గంలో 152 మంది హోమ్ ఓటింగ్‌కు అర్హులుగా ఎన్నికల అధికారులు గుర్తించారు. 85 ఏళ్ల వృద్ధులు, నడవలేని దివ్యాంగులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా నేరుగా తమ ఇళ్ల వద్దే ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఈ క్రమంలో పోలింగ్ సిబ్బంది సంబంధిత ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓట్లను వేయించనున్నారు. కాగా హోమ్ ఓటింగ్ నిర్వహణకు గాను రిటర్నింగ్ అధికారి ఐదు టీమ్‌లను నియమించారు. ఇందులో పోలింగ్ సిబ్బందితో పాటు ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఐదుగురు సభ్యులను నియమించడం జరిగింది.

నేడు మెగా రక్తదాన శిబిరం

పెందుర్తి, మే 4: సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పెందుర్తిలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్టు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి శ్రీను శుక్రవారం తెలిపారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని రక్తదాతు 86399 99343 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రత్యేక అవసరాల చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

ఉక్కుటౌన్‌షిప్, మే 4: గాజువాక డిజైర్ సొసైటీలోని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పౌష్టికాహారం కిట్లను శనివారం అందజేశారు. హెచ్ఐవీ సోకిన పిల్లలు మందులు వాడుతారని, వారికి పౌష్టికాహారం చాలా ముఖ్యమని భావించి సంబంధిత ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఏ అవసరం ఉన్నా తాను సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ లక్ష్మణ్, ప్రతినిధులు జ్యోతి, సాహితి, చిరు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 24, టమాటా 22, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజ్ 24, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 36, బరబాటి 32, ముల్లంగి 38, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోసకాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడుచిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	470
విజయనగరం	474
శ్రీకాకుళం	474

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	125
ఫారం ధర	--	145
విత్ స్కిన్	--	260
స్కిన్‌లెస్	--	270



59వ వార్డులో ప్రజలకు మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలోని ఓ హోటల్‌లో దోశ వేస్తున్న ఆనంద్‌కుమార్

అధికార పీఠం మాదే..

కూటమి మేనిఫెస్టోను ఎవరూ నమ్మడం లేదు

ప్రజల అవసరాలను తీర్చిన ఘనత వైసీపీదే

పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, మే 4: సార్వత్రిక ఎన్నికల్లో అధికార పీఠాన్ని వైసీపీయే దక్కించుకుంటుందని, ఓటర్లందరూ తమ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 59వ వార్డులో శనివారం ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల మోసపూరితమైన మాటలను, ప్రకటనలను ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేయడంతో పాటు టీడీపీ మేనిఫెస్టోను అమలు చేయడం ఎలా సాధ్యం కాదో వివరించారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేసిందన్నారు. ముఖ్యంగా ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చేలా అన్ని ప్రాంతాల్లో సచివాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చి, తద్వారా ప్రజావసరాలను తీరుస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆనంద్ కుమార్ అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నప్పుడే తాను సొంత నిధులతో అభివృద్ధి పనులను చేపట్టానని, వివిధ కారణాల పింఛన్లు అందనివారికి ప్రతినెలా సొంతంగా పెన్షన్లు అందజేస్తున్నానని, అందువల్ల తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పశ్చిమను ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేశ్, వైసీపీ 59వ వార్డు అధ్యక్షుడు రేవల సత్యనారాయణ, నాయకులు పుర్రె సురేశ్, గల్లా శ్రీను, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

దోశ వేసిన ఆనంద్‌కుమార్

ప్రచారంలో భాగంగా ఆడారి ఆనంద్‌కుమార్ గాజువాక ఆర్టీసీ డిపో వద్దనున్న చిన్న హోటల్‌లోకి వెళ్లి అక్కడ పెనంపై దోశ వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం హోటల్ నిర్వాహకులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా అడిగి తెలుసుకున్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత స్థానికులు మువ్వల కృష్ణారావు, మువ్వల హరిబాబులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయనన్నారు.

91,92 వార్డుల్లో 'ఆడారి'కి మద్దతుగా బెహరా భాస్కరరావు ప్రచారం

గోపాలపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌తో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు 91, 92 వార్డుల్లోని లక్ష్మీనగర్, పద్మనాభ నగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఓటర్లకు వివరించి ఆనంద్‌కుమార్, ఝాన్సీలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలను కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.



సుసర్ల కాలనీలో ప్రచారంలో పాల్గొన్న గణబాబు, తదితరులు



గణబాబును కలిసిన క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు

ఎన్.ఎ.డి. జంక్షన్ మే 4: రాష్ట్రంలో ఆగిపోయిన సంక్షేమం, అభివృద్ధి తిరిగి గాడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చంద్రబాబును సీఎమ్ చేయాలని తెదేపా పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. జీవీఎమ్‌సీ 90వ వార్డు పరిధిలోని ఏపీఎస్ఈబీ కాలనీ, సుసర్లకాలనీ, రజకకాలనీ తదితర ప్రాంతంలో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీల్లో మహిళలు, ఆపార్ట్‌మెంట్ వాసులు ఆయనకు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైకాపా పాలనలో రాష్ట్ర అన్నిరంగాల్లో ఎటువంటి అభివృద్ధి లేకుండా కుంటుపడిపోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కూటమి అభ్యర్థులు గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, తెదేపా నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, స్థానిక కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

61వ వార్డులో గణబాబు తల్లి ప్రచారం

మల్కాపురం: గ్రేటర్ 61వ వార్డులో టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి గణబాబు తల్లి లక్ష్మి ఎన్నికల ప్రచారం చేశారు. తమ కుమారుడిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తారన్నారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మజ్జి సోమేశ్, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, కాకి పోలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో గణబాబు తల్లి లక్ష్మి, తదితరులు

గణబాబుకు మద్దతుగా క్రీడాకారుల ర్యాలీ

గోపాలపట్నం/ఎన్ఏడీ: టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి గణబాబుకు మద్దతుగా నగరంలోని క్రీడా సంఘాల సభ్యులు ఎన్ఏడీ కూడలి నుంచి గోపాలపట్నం జంక్షన్ వరకు శనివారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి క్రీడాకారుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశానన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులను కోరారు.

తొలివిడత చందనం అరగదీతకు శ్రీకారం

సింహాచలం, మే 4: వరాహలక్ష్మీనృసింహస్వామికి సమర్పించనున్న శ్రీచందనం తొలివిడత అరగదీతకు సంప్రదాయ పూజల అనంతరం ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు శ్రీకారం చుట్టారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం చైత్రమాస బహుళపక్ష ఏకదశి పురస్కరించుకుని శనివారం ప్రభాత ఆరాధనల తరువాత ఆలయ బేడామండపంలో పద్మనిధి వద్ద ముందుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిలల వద్ద ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో పూజలు చేశారు. అనంతరం గంధపు చెక్కను శిరస్సున దాల్చి బేడా మండపం తిరువీధి జరిపి అంతరాలయంలో స్వామివారి చెంతన ఉంచి విన్నపాలు చేశారు. తరువాత ముందుగా సిద్ధం చేసిన ప్రత్యేక శిలపై ప్రధానార్చకుడు నోటికి గుడ్డ చుట్టుకుని భక్తితో చందనం అరగదీతకు శ్రీకారం చుట్టారు. తొలుత అరగదీసిన చందనాన్ని అంతరాలయంలో స్వామివారి సన్నిధిలో ఉంచి పూజలు చేశారు. అనంతరం వరుస క్రమంలో రెండవ ప్రధానార్చకుడు రమణాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్, ఈఓ శ్రీనివాసమూర్తి, ఏఈఓ ఆనందకుమార్, పర్యవేక్షణాధికారి వెంకటరమణ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధికారి కొత్వాల్ నక్కాన సత్యారావు, ప్రత్యేక ఆహ్వానితులు, జిల్లా న్యాయమూర్తి అలపాటి గిరిధర్, మాజీ పాలకమండలి సభ్యులు చందనాన్ని అరగదీశారు. పద్దెనిమి సానలమీద (శిలలపై) ఆలయ నాల్గవ తరగతి సిబ్బంది స్నేహితులతో కలిసి తొలిరోజున 36 కిలోల శ్రీచందనపు ముద్దను అరగదీయగా స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి దాన్ని ఆలయ పద్మనిధి (భాండాగారం)లో భద్రపరిచారు.



చందనం అరగదీతను ప్రారంభిస్తున్న ప్రధానార్చకుడు, తదితరులు



ఈఓ శ్రీనివాసమూర్తితో దాత నంద దంపతులు

అప్పన్న ఆలయ స్వర్ణ తాపడానికి ఎన్ఆర్ఐ వితరణ

సింహగిరిపై వరాహలక్ష్మీనృసింహస్వామి కొలువుదీరిన ప్రహ్లాద హృదయ కుహరం పూర్తిగా స్వర్ణ తాపడం చేయించేందుకు ఎన్ఆర్ఐ ముందుకు వచ్చినట్టు ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. నగరంలోని లాసెన్స్‌బే కాలనీకి చెందిన కె.నంద, త్రిపుర దంపతులు అమెరికాలోని చికాగో నగరంలో వ్యాపార రీత్యా ఉంటున్నారు. వారు గతేడాది స్వామివారి అభిషేకానికి వినియోగించే సహస్రధార, ఇతర రజిత సామగ్రిని కానుకలుగా అందజేశారు. ప్రస్తుతం స్వామి కొలువుదీరిన ప్రహ్లాద హృదయ కుహరాన్ని పూర్తిగా స్వర్ణమయం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అందుకు అవసరమైన అంచనాలను దేవస్థానం అధికారులు రూపొందించిన వెంటనే ఆర్థిక సాయం చేస్తామని వెల్ల డించారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవాలన్న ఆకాంక్షతో చికాగో నుంచి స్వదేశానికి వచ్చినట్టు తెలిపారు.

గ్రీన్ సిటీలో మహా కుంభాభిషేక ఉత్సవాలు ప్రారంభం

కూర్మన్నపాలెం, మే 4: జీవీఎంసీ 88వ వార్డు పరిధి వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్ సిటీలో శనివారం మహా కుంభాభిషేక ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు వాసుస్వామి, శ్రీధర్ స్వామిల పర్యవేక్షణలో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీలక్ష్మీ ఆండాళ్ సమేత వైభవ్ వేంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు, సామూహిక వ్రతాలు నిర్వహించారు. మహిళలు అన్నమాచార్యుని భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వీవీ కృష్ణారావు, రాజ్యలక్ష్మి, చిన్న సురేశ్, శాంతి, శ్రీను, వినయ్, సునీల్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో శ్రీవారికి తులసీదళార్చన

పెదగంట్యాడ: జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీలోని వేంకటేశ్వరస్వామికి శనివారం తులసీదళార్చన జరిపారు. సర్వాలంకార భూషితుడైన శ్రీవారికి తులసీదళాలు, తులసి మాలలను భక్తులు సమర్పించారు. పలువురు మహిళలు స్వామివారి భక్తిగీతాలను ఆలపించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సింహాచలం దేవస్థానం ట్రస్టీ దొడ్డి రమణ, ఆలయ ధర్మకర్త మంత్రి మంజులతో పాటు అధిక సంఖ్యలు సంఖ్యలు పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



గ్రీన్ సిటీలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

మల్కాపురం/గోపాలపట్నం, మే 4: పశ్చిమ నియోజకవర్గం ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అత్తిలి విమలను, విశాఖ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సత్యారెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ నాయకులు శనివారం 59, 63, 91, 92 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 59వ వార్డు పరిధి చైతన్యనగర్, కొత్త నక్కవానిపాలెం, పాత చెక్‌పోస్టు ఏరియా, గాజువాక ఆర్టీసీ డిపో, క్రాంతినగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు పైడిరాజు, సత్యాంజనేయ, రాంబాబు, అప్పారావు, వనజాక్షి, జయ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాజీ జంక్షన్ నుంచి గోపాలపట్నం వరకు ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా మహిళలు భారీ ర్యాలీని శనివారం సాయంత్రం చేపట్టారు.



అమరావతినగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం

తెలుగుదేశం పార్టీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే 4: రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపాలనకు రోజులు దగ్గరపడ్డాయని తెలుగుదేశం పార్టీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి అమరావతినగర్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడేవారిని ఎవరూ క్షమించరన్నారు. వైసీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కూటమి మేనిఫెస్టోకు ప్రజలంతా ఆకర్షితులయ్యారన్నారు. గత ఎన్నికల ముందు లేనిపోని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రజలను వంచించిందని విమర్శించారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్‌కు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పల్లా కోరారు. సమావేశంలో టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, నాయకులు అచ్యుతరావు, రమేశ్, ముమ్మన మురళీ, రౌతు గోవింద్, తదితరులు పాల్గొన్నారు. కాగా గాజువాక ప్రాంతానికి చెందిన కబడ్డీ, ఇతర క్రీడాకారులు ఇక్కడి పార్టీ కార్యాలయంలో పల్లాను కలిసి మద్దతు పలికారు. తామంతా కూటమి విజయం కోసం పనిచేస్తామన్నారు.

86వ వార్డులో పల్లా శ్రీనివాసరావు సతీమణి ప్రచారం

కూర్మన్నపాలెం: మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావును గెలిపించవలసిందిగా ఆయన సతీమణి లావణ్య 86వ వార్డు వుడానగర్‌లో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

మిందిలో 'పల్లా'కు అపూర్వ ఆదరణ



మిందిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68 వార్డు పరిధి మిందిలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పార్టీ నాయకుడు ఈటి శ్రీను ఆధ్వర్యంలో మిందిలో ప్రచారం చేపట్టగా పల్లాకు స్థానికులు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాకతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూటమి విజయం చారిత్రాక అవసరమన్నారు. ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైసీపీకి ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, నాయకులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, శీరం రాజేశ్, డొప్ప అప్పలరాజు, వి.జీవన్‌బాబు, తిప్పల వెంకటరమణ, ఎం.షాలిని, ఎస్.భాస్కర్, గోపిశెట్టి గోపి, తదితరులు పాల్గొన్నారు. వైసీపీ గాజువాక అభ్యర్థి అమర్‌నాథ్ స్వగ్రామం మిందిలో 'పల్లా'కు ప్రజల మంచి ఆదరణ లభించడంతో కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నరవలో ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు

కూటమి ప్రభుత్వం రావడం ఖాయం

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, మే 4: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తి పరిధిలోని నరవ, కోటనరవ, గవర జగయ్యపాలెం, సత్తివానిపాలెం, జెర్రిపోతులపాలెం, చింతగట్లలో శనివారం పంచకర్ల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు ఆయనకు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ, చంద్రబాబు, పవన్ త్రిమూర్తు ద్వయంతో ఏపీ హ్యాపీగా ఉంటుందని ప్రజలు గ్రహించారన్నారు. వైసీపీకి ఎందుకు ఓటేయాలని, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని జగన్ బటన్ నొక్కినందుకా అని ప్రశ్నించారు. ఐదేళ్లల్లో పాలనలో నొక్కుడు తప్ప అభివృద్ధి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే అది ప్రజా విజయమని పంచకర్ల పేర్కొన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా జనం మాత్రం ఓటుతో బై బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పంచకర్ల పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, నాయకులు ఒబ్బిన శ్రీకాంత్, ఇందల రమణ, ఒమ్మి సత్యం, ఇప్పిలి చిన్నారావు, ఎన్.సన్యాసిరావు, డి.గణేశ్, డి.రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు వైసీపీ వర్గీయులు చేరిక

వేపగుంట: జీవీఎంసీ 93వ వార్డు పరిధి ప్రహ్లాదపురం, విరాటనగర్ ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీ వర్గీయులు జనసేన పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ప్రహ్లాదపురంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పంచకర్ల మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. యువతకు గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతోమందికి దేశ, విదేశాల్లో ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసీపీ హయాంలో ఎటువంటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేనందునే తాము జనసేన పార్టీలో చేరినట్టు కోరాడ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, నాయకులు గంగ వరహాలు, వెంకటేశ్, వినోద్‌కుమార్, సతీశ్, బాలేశ్వర్‌రెడ్డి, గిరి, ఆదిబాబు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



పంచకర్ల రమేశ్‌బాబు సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ వర్గీయులు

డెయిరీ నిధులు దుర్వినియోగం చేస్తున్న 'ఆడారి': టీడీపీ నాయకుల ఆరోపణ

మల్కాపురం, మే 4: వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ డైయిరీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, డెయిరీ సిబ్బందిని ఎన్నికల ప్రచారంలో వినియోగించుకుంటూ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపంచారు. ఇక్కడి హిమాచల్‌నగర్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డెయిరీ నిధులను దుర్వినియోగం చేయడంతో వల్ల సంస్థ నష్టాల బారినపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీ కండువా మార్చుకుని పశ్చిమలో ఆనంద్‌కుమార్ పోటీ చేస్తున్నా టీడీపీ అభ్యర్థి గణబాబు విజయం తథ్యమన్నారు.

విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గల్లా చిన్న, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు, టీడీపీ నాయకులు శీరం ఉమామహేశ్వరి, వంశీకిశోర్, విశ్వనాథుల దినకర్, సీహెచ్ రామ్మోహన్‌నాయుడు, ఎం.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ అంశంపై వైసీపీ డ్రామాలు: జనసేన



మాట్లాడుతున్న మూర్తి యాదవ్

మహారాణిపేట, మే 4: విశాఖలో వైసీపీకి ఓటమి కనిపించటంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఆ పార్టీ నేతలు కొత్త నాటకాలు ప్రారంభించారని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లుగా మంత్రులు స్టీల్‌ప్లాంట్‌పై లేఖలు రాసి చేతులు దులుపుకుందన్నారు ఎన్నికల ముందు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రాజీనామా చేస్తానని అంటున్నారని, ప్రధాని మంత్రి హామీ ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటానని కొత్త డ్రామాలు మొదలు పెట్టారన్నారు. ప్రధానికి సవాలు విసిరేస్థాయి గుడివాడకు లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ను గతంలో చంద్రబాబు, దివంగత మాజీ ప్రధాని వాజ్‌పాయ్ కాపాడారని తెలిపారు. అమర్‌నాథ్ గాజువాకలో వైసీపీ తరపున పోటీచేస్తు అక్కడ పరిశ్రమల నుంచి ఎన్నికల కోసం డబ్బులు దండు కున్నా రన్నారు. నాయకులు బైరెడ్డి పోతన రెడ్డి , కే నాగలక్ష్మి పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులతో శ్రీభరత్ భేటీ

జగదాంబ కూడలి, మే 4: సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు నగర టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9గంటలకు విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ వారితో భేటీ కానున్నారు. నగరానికి చెందిన సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానుల సంఘం ప్రతినిధులు, వేగిరాధా కృష్ణ, డి.సత్యానారాయణ, కె.శ్రీనివాసరావు, తగరపువలస కు చెందిన ఎం.శ్రీనివాస్(పులి) టర్నర్ చౌల్ట్రీ వద్ద కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. శ్రీభరత్‌తోసమావేశానికిఅభిమానులు రావాలని కోరారు.



రెడ్డికంచరపాలెం ప్రచారంలో పాల్గొన్న విష్ణుకుమార్‌రాజు



మాధవధార తెన్నేటినగర్‌లో కరపత్రాలందిస్తున్న శ్యామల, వార్డుల నాయకులు

కూటమి విజయంతోనే ప్రజా సంక్షేమం

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

మర్రిపాలెం, మే 4: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన అందించే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉత్తర ని యోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు ఓటర్లను కోరారు. శనివారం మర్రిపాలెంలోని పలుకాలనీల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మర్రిపాలెం, మహరాణివీది, జ్యోతి నగర్, గవరవీధిల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. కమలం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ఉద్యోగాలులేక యువత నష్టపోయారన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంతో ఉన్న కూటమి అభ్యర్థులను విజ్ఞతతో ఆలోచించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్తీక్‌కుట్టా, జనసేన నా యకులు రఘు, బీజేపీ నాయకులు ఆదిబాబు, నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకులు పాల్గొన్నారు.

కంచరపాలెం: ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.జీవీఎంసీ 54వార్డు పరిధి సన్ రైజ్ క్లబ్ వివేకానందవీధి, దేవేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తనకు అవకాశం కల్పిస్తే నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాన న్నారు. చేస్తానన్నారు. వైసీపీని గెలిపిస్తే అరాచకాలుకు హద్దు లేకుండా పోతుందన్నారు.కార్యక్రమంలో కుట్టాకార్తీక్, పెంటకోట త్రినాదరావు, ఆర్.రాంబాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాధవధార/ మురళీనగర్: విష్ణుకుమార్ రాజుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కుమార్తె శ్యామల దీపిక ప్రజలను అభ్యర్థించారు. 51వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రస్తుత అధికార వైసీపీ పాలనలో విఫలమైందన్నారు. బీజేపీ నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు అల్లుడు సునీల్ పేర్కొన్నారు. 50వవార్డులో టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



ఆడియో సీడిని ఆవిష్కరిస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్



ఆఫీషియల్ వాసులను జనసేనలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు జనం సిద్ధం

» 'మన పోరాటం' ఆడియో ఆవిష్కరణలో వంశీకృష్ణ శ్రీనివాస్

అక్కయ్యపాలెం, మే 4: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై విసిగిపోయిన ప్రజలు ఆయనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ హెచ్చరించారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ రూపొందించిన మన పోరాటం పేరిట ఆడియో సీడీని వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం దొండపర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకపాలనపై బీవీ రామ్ చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మద్య నిషేధం అమలు చేస్తామని మాటతప్పారని, ఈస్థితిలో ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ ఆడియో సీడీని రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, వార్డు టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, వి.వంశీ, సురేష్‌బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాణిపేట: కలెక్టరేట్ జంక్షన్ సమీప ప్రాంతం అఫీషియల్ కాలనీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరారు. శనివారం కాలనీకి చెందిన కార్యదర్శి ఆళ్ల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వేణుగోపాల్ తదితరులతోపాటు పలువురు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

పూర్ణామార్కెట్: గ్రేటర్ 38 వార్డుకు చెందిన వైసీపీకి చెందిన మైలపల్లి సతీష్, కొమ్మెజు దేవి, పి.అనూష, సూరాడ పద్మ వంశీకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

అల్లిపురం: జీవీఎంసీ 34వ వార్డు అచ్చియ్యమ్మపేటకు చెందిన అధిక సంఖ్యలో ముస్లిం కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం కుటుంబాల అభివృద్ధికి అన్నివిధాల తోడ్పాటు అందిస్తానని వంశీకృష్ణ హామీ ఇచ్చారు. వంశీకృష్ణ జ్ఞానాపురంలోని పునీతపేతురు దేవాలయం కార్యాలయం వద్ద సేవకులతో ఆత్మీయసమావేశం నిర్వహించారు. ముందుగా విచారణ గురువులు ఫాదర్ జ్ఞానప్రకాశ్ వంశీకృష్ణకు ఆశీర్వచనాలందించారు. పీపీసీ అధ్యక్షుడు ఎం.రాజేష్, బీ జేపీ అధ్యక్షులు ఐతి మధుబాబు, అంతోని శేఖర్, వంకా సంజీవరావు, ఐతి రవిపాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు



బర్మా కాలనీలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేకే రాజు

మాధవధార, మే 4 ; ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పేర్కొన్నారు. శనివారం నార్త్ నియోజకవర్గంలోని 49వవార్డు బర్మాక్యాంపు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. 49వవార్డు పార్టీ శ్రేణులు, యువజన విభాగం, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు ఉన్నారు.

సీతమ్మధార: స్థానిక వైసీపీ కార్యాలయంలో 26వ వార్డు చిన్నూరు, లలిత నగర్, రామకృష్ణ నగర్‌కు చెందిన పలువురు టీడీపీ, జనసేనకు చెందిన యూత్ నాయకులు వార్డు వైసీపీ నాయకుడు బొడ్డేటికిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయిన వారిలో సస్పెన్స్ భాయ్స్, మెగా బాయ్స్, కేజీఎస్ యూత్ బాయ్స్ అసోసియేషన్లకు చెందిన పవన్, అరుణ్, సారధి, ఇషాక్, వెంకట సూరి, తరుణ్, శ్రీను, విజయ్ లోకేష్, మాదేశ్, వంశీ, శంకర్, శ్రీను తదితరులు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆళ్ల శివ గణేష్, సునీల్ పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం: క్రీడలు అభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన స్పోర్ట్స్ మీట్‌కు రాజు హాజరయ్యారు. ఈ మేరకు ఆయన కోచ్‌లను, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను రూ. 16.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవీ రవిరాజు, బులుసు జగదీష్, బాక్సర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురి చేరిక

తాటిచెట్లపాలెంలో కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో తారకరామనగర్, సంతోషిమాత కాలనీ, రామచంద్రానగర్, లక్ష్మీనారాయణపురం-2 ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీలో చేరారు. వీరికి కేకే రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో కొప్పిశెట్టి రమణ, రావూరి రాంబాబు, మైలపల్లి హరి, ఇప్పిలి జనార్ధన, కాయల అప్పలరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పైడి రమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, సీనియర్ నాయకుడు హరిపట్నాయక్ పాల్గొన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 55వార్డు దర్గానగర్‌లో మైనార్టీల సంఘ సెక్రటరీ జామి కరుణ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన వారిని కె.కె.రాజు ఆహ్వానించారు. కార్పొరేటర్ శశికళ, కె.పి.రత్నాకర్ పాల్గొన్నారు.

అనుకున్నదొక్కటి...!

... మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల మంజూరు నిలిచిపోయింది. దీంతో కొత్త బస్సులు కొనుగోలుకు అవకాశం లేక ప్రైవేటు బస్సులను అద్దెకు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు గగ్గోలు పెడుతున్నారు.

ఖాళీల భర్తీపై నిర్లక్ష్యం

రాష్ట్ర విభజన నాటికి ఆర్టీసీలో 62 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, సంస్థ ప్రభుత్వంలో విలీనం అయ్యే సమయానికి ఆ సంఖ్య 52 వేలకు, ప్రస్తుతం 48 వేలకు తగ్గిపోయిందని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శిస్తున్నారు. టీడీపీ హయాంలో 3,600 డ్రైవర్ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను సిద్ధం చేశారని, వైసీపీ వచ్చిన తరువాత దానిపై కదలిక లేదని నిట్టూరుస్తున్నారు. పైగా ఆర్టీసీ బస్సుల కొనుగోలుకుబడ్జెట్ కేటాయింపులు నిలిపివేసి, అద్దె బస్సుల సంఖ్యపెంచడం ద్వారా ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఉద్యోగులు, కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వంలోని ఇతర శాఖలతో పోల్చితే ఆర్టీసీలోనే ఉద్యోగుల మరణాలు ఎక్కువని, ప్రతి నెలా సగటున 26 నుంచి 29 మంది వివిధ కారణాలతో మృత్యువాతపడుతున్నారన్నారు. కేన్సర్, పక్షవాతం, అంగవైకల్యం వంటి వాటికి గురైనవారికి మాత్రమే కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించి, ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఉద్యోగ సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. అనారోగ్య కారణాలతో డ్రైవర్, మెకానిక్ వంటి ఉద్యోగాలకు అన్‌ఫిట్‌గా మారుతున్నారని, అలాంటివారు రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది ఉన్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు

... మొదటి పేజీ తరువాయి

చేస్తామని పోర్టు ప్రతినిధులు వారికి తెలిపారు. ఈ చర్చలతోనే శనివారం అంతా గడిచిపోయింది. స్టీల్‌ప్లాంటుకు తక్షణం సాయం అందించే విషయంలో పోర్టు యాజమాన్యం తగు రీతిలో స్పందించకుండా జాప్యం చేయడంపై ఉక్కు వర్గాలు మండిపడుతున్నాయి.

రూ.650 కోట్ల ముడి పదార్థాలు మూలుగుతున్నాయి

అదానీ గంగవరం పోర్టులో స్టీల్‌ప్లాంటుకు చెందిన కోల్, లైమ్‌స్టోన్ 2.6 లక్షల టన్నులు ఉన్నాయి. వాటిని ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెరికా, గల్ఫ్ దేశాల నుంచి దఫదఫాలుగా దిగుమతి చేసుకున్నారు. వాటి విలువ రూ.650 కోట్లు. ఇవన్నీ పోర్టులో ఉండిపోవడం వల్ల ప్లాంటుకు ముడి పదార్థాల కొరత ఏర్పడి స్టీల్ ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. రోజుకు 20 వేల టన్నుల ఉత్పత్తి జరగాల్సి ఉండగా ఇప్పుడు కేవలం 3 వేల టన్నులే వస్తోంది. దీనివల్ల స్టీల్‌ప్లాంటు కు భారీ నష్టాలు రానున్నాయి.

ఓట్ల కొనుగోలుకు వైసీపీ యత్నాలు!

..... మొదటి పేజీ తరువాయి

ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తోంది.

రహస్య మార్గాలపై అన్వేషణ

ఎన్నికల అధికారులు, ప్రత్యర్థి పార్టీల నిఘా నేపథ్యంలో వార్డులకు డబ్బును రహస్యంగా తరలించే మార్గాలను అన్వేషించే పనిలో అధికార పార్టీ అభ్యర్థులు ఉన్నారంటున్నారు. ఈ విషయం మూడో వ్యక్తికి తెలిస్తే ప్రత్యర్థులకు లీక్ చేస్తారనే భయంతో అత్యంత నమ్మకస్తులైన ఒకరిద్దరితో మాత్రమే చర్చిస్తున్నారని వైసీపీలోని ముఖ్యనేతలే పేర్కొనడం పరిస్థితికి అద్దం పడుతోంది.

ఓటింగ్ శాతం పెరగాలి: లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 4: విద్యావంతులంతా పోలింగ్ రోజు పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని జైభారత్ పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్‌లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

నేటి నుంచి ఉద్యోగుల ఓటింగ్

» పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఏయూలో ఫెసిలిటేషన్ సెంటర్లు

విశాఖపట్నం, మే 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగు లు ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేయనున్నారు. ఇందుకోసం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టరు ఎ.మల్లికార్జున ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల ఐదు, ఆరోతేదీల్లో పీవోలు, ఏపీవోలు, ఏడోతేదీన ఓపీవోలకు ఏయూ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి, విశాఖ తూర్పు, దక్షిణ నియోజకవర్గాలకు తెలుగు మీడియం, విశాఖ ఉత్తర, విశాఖ పశ్చిమ, గాజువాక, పెందుర్తి నియోజకవర్గాలకు ఇంగ్లీష్ మీడియం స్కూలులో కేంద్రాలుంటాయన్నారు. ఇతర జిల్లాల ఉద్యోగులకు ఈనెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఏయూ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మొదటి అంతస్తులో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. విశాఖలో ఓటు హక్కున్న పోలీసులు సంబంధిత ఆర్వో కార్యాలయంలో ఈనెల ఏడో తేదీన ఓటు వేయవచ్చున న్నారు. ఏయూ పాఠశాలల్లో జిల్లాకు చెందిన ఆర్టీసీ ఉద్యో గులు, ఇతర జిల్లాల్లో ఓటు హక్కుండి, ఇక్కడ పని చేస్తున్న పోలీసులకు ఈనెల ఏడో తేదీన, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు న్న గ్రేహౌండ్స్ పోలీసులు ఆదివారం నుంచి ఈనెల ఎనిమిదో తేదీ వరకు, జిల్లాలో ఓటు హక్కున్న గ్రేహౌండ్స్ పోలీసులు ఏడు, ఎనిమిది తేదీలలో, 16వ బెటాలియన్ పోలీసులు ఈనెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఓటు హక్కు వినియోగిం చుకోవాలన్నారు. రెండోవిడత ర్యాండమైజేషన్ పూర్తైన ఉద్యోగులకు ఆదివారం నుంచి శిక్షణ ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకోవాలన్నారు. శిక్షణ కేంద్రాల నుంచి ఫెసిలిటేషన్ సెంట ర్లకు ఉద్యోగులను బస్సుల్లో తీసుకువెళ్తామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల సమాచారం తెలిసేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేశామని, సహాయకుల్ని కూడా నియమించామన్నారు. ప్రతి ఉద్యోగీ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

... మొదటి పేజీ తరువాయి

సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సూచించారు. శనివారం నగరానికి వచ్చిన ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. ఈ క్రమంలో న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులంతా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవో, ఏపీవోలకు ఈవీఎంల వినియోగంపై అందించిన శిక్షణపై ఆరా తీశారు. ఈవీఎంలలో పేర్లు, గుర్తులు లోడ్ చేసే విధానం, వీవీ ప్యాట్ల ద్వారా స్లిప్పులు వస్తున్న తీరును పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఒకటికి, రెండుసార్లు తనిఖీ చేయాలన్నారు. ఉద్యోగులు ఓట్లు వేసేందుకు అనువుగా ఏయూ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల పరిధిలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామా తెలిసేలా సైన్ బోర్డుల ఏర్పాటుపై జీవీఎంసీ ఏడీసీ విశ్వనాథన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ మల్లికార్జున, జేసీ మయూర్ అశోక్‌లతో కలిసి పరిశీలించారు.

వైసీపీ దౌర్జన్యకాండ

... మొదటి పేజీ తరువాయి

తమ ఇంటిని ధ్వంసం చేసి తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని బాధితుడు గంగాధర్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలిసి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు అండగా వ్యవహరిస్తున్నారని, దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ దశలో పోలీసుల తీరుకు వ్యతిరేకంగా కూటమి కార్యకర్తలు పెద్దఎత్తున స్టేషన్ వద్దకు చేరుకోవడం, గంగాధర్‌కు మద్దతుగా బూడి ముత్యాలనాయుడు కుమారుడు, స్వతంత్ర అభ్యర్థి రవికుమార్, దేవరాపల్లి ఎంపీపీ భర్త కిలపర్తి భాస్కర్ తదితరులు ఆందోళనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

పరామర్శకు వెళ్లిన సీఎం రమేష్‌పై దాడితో నిరసన

దాడికి గురైన గంగాధర్‌కు బాసటగా నిలవడంతో పాటు బూడి వర్గీయుల దాడిలో ధ్వంసమైన అతని ఇంటిని పరిశీలించేందుకు బూడి మొదటి భార్య కుమారుడు రవికుమార్‌లతో కలిసితారువ వెళ్లిన సీఎం రమేశ్‌పై బూడి వర్గీయులు దాడి చేసి, వాహనాన్ని ధ్వంసం చేయడం కలకలం రేపింది. ఈ దశలో పోలీసులు బలవంతంగా సీఎం రమేశ్‌ను పోలీసు వాహనంలో తారువ నుంచి స్టేషన్‌కు తీసుకువెళ్లేందుకు యత్నించారు. అయితే సీఎం రమేశ్ ఉన్న వాహనాన్ని కదలనీయకుండా బూడి వర్గీయులు అడ్డుకోవడంతో పాటు జీపును ధ్వంసం చేశారు.

బూడి వర్గీయుల తీరుపై నిరసన

బీజేపీ కార్యకర్త గంగాధర్, సీఎం రమేశ్‌పై బూడి వర్గీయుల దాడులు, ఆపై సీఎం రమేశ్ వాహనం ధ్వంసం తదితర ఘటనలతో తారువతో పాటు మండల కేంద్రమైన దేవరాపల్లిలో ఉద్రిక్తత నెలకొంది. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలను నిరసిస్తూ కూటమి కార్యకర్తలు ఆందోళన చేశారు. డిప్యూటీ సీఎం ఇలాకాలో చోటుచేసుకున్న ఈ సంఘటన స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. కాగా ఈ వ్యవహారానికి సంబంధించి పోలీసులు సీఎం రమేశ్‌ను శనివారం రాత్రి దేవరాపల్లి నుంచి పంపించి వేసినప్పటికీ, బూడి వర్గీయుల చేతిలో దాడికి గురైన వారిపైనే కేసులు నమోదు చేయడానికి యత్నించడాన్ని కూటమి నేతలు తప్పుపడుతున్నారు. ఈ వివాదంలో పోలీసులు ఏకపక్షంగా డిప్యూటీ సీఎంకు మద్దతుగా నిలవడాన్ని సీఎం రమేశ్ తప్పుబట్టారు. వివాదాల నేపథ్యంలో దేవరాపల్లి మండల కేంద్రంలో పోలీసులు భారీగా మోహరించడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం స్థానికుల్లో నెలకొంది.

జగనాసుర పాలనను అంతమొందించండి

... మొదటి పేజీ తరువాయి

తెలుగుజాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పొదుపుతో డ్వాక్రా మహిళలు ప్రపంచ ఖ్యాతి పొందేలా చంద్రబాబు తీర్చిదిద్దితే..నేడు జగన్‌రెడ్డి తెలుగు గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరిపై రూ.5 లక్షల అప్పు చేశాడన్నారు. అభివృద్ధిని విస్మరించి, ప్రతిపక్షాలపై అక్రమ కేసుల బనాయింపుతోనే ఐదేళ్ల గడిపేశారన్నారు. రైతులను, యువతను, నిరుద్యోగులను మోసం చేశారని బాలకృష్ణ ఆరోపించారు. చివరకు తల్లి, చెల్లికి కూడా అన్యాయం చేశారన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీల కోసం అమలు చేసిన 25 పథకాలను రద్దు చేశారన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలను మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు. ఏ గ్రామంలోనైనా ఒక సీసీ రోడ్డు అయినా నిర్మించారా?...అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్యకు నోచుకోకుండా చేశారన్నారు. అవన్నీ మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే సాకారం అవుతాయన్నారు. జగన్ పాలనలో ఇబ్బందులు, అక్రమ కేసులకు గురైన వారికి త్వరలో మంచి రోజులు రానున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా సీఎం రమేశ్‌ను, చోడవరం ఎమ్మెల్యేగా కేఎస్ఎన్ఎస్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు, టీడీపీ నేత గూనూరు మల్లునాయుడు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కోట నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, గల్లా రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దాడులపై గోప్యత!

... 1వ పేజీ తరువాయి

మినహా పట్టుకున్న వస్తువులు, నగదుపై జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ గాని, మీడియా విభాగం గానీ అధికారికంగా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు.

ఉన్నత స్థాయి ఒత్తిడే కారణమా?

ఈ వ్యవహారంలో అధికార పార్టీ నుంచి ఉన్నతస్థాయిలో ఒత్తిళ్లు వచ్చాయనే ప్రచారం సాగుతోంది. ఎన్నికల అధికారులెవరూ ఈ విషయంపై మాట్లాడకపోవడం, ఎఫ్ఐఆర్ నమోదుచేసిన అనంతరం పోలీసులు వివరాలు వెల్లడించడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. పోలీసులు అందించిన వివరాల మేరకు...ఎంవీపీ ఇంట్లో 500 చీరలు, 400 టీషర్టులు, 1000 ఆటోడ్రైవర్ల యూనిఫాంలు, మూడు వాచీలు, రూ.30 వేల నగదు, ఎన్నికల ప్రచార సామగ్రి లభించింది. దీనికి సంబంధించి ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో ప్రదీప్ అనే ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెందిన అధికారి ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా మూడు బృందాలుగా వచ్చిన సుమారు 25 మంది సిబ్బంది ఏకంగా ఆరేడు గంటలపాటు సోదాలు నిర్వహించి కేవలం చీరలు, టీషర్టులే పట్టుకున్నారా?...అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటితోపాటు ఓటర్లకు ఇచ్చేందుకు సిద్ధం చేసిన కూపన్లు భారీగా స్వాధీనం చేసుకున్నా వాటి వివరాలు వెల్లడించలేదని స్థానికులు చెబుతున్నారు. కాగా వారం క్రితం మర్రిపాలెంలో విశాఖ దక్షిణ వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చెందిన రామబాణం కళాశాలలో స్వాధీనం చేసుకున్న రూ.67 లక్షలకు సంబంధించి పోలీసులే వివరాలు వెల్లడించారు. అధికారులు పెదవి విప్పలేదు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన దాడులకు సంబంధించి మొత్తం వివరాలను కలెక్టర్ నాలుగు రోజుల క్రితం వెల్లడించారు. కానీ పెద్దస్థాయిలో దాడులు జరిగినప్పుడు మాత్రం ఆయన మీడియాకు దూరంగా ఉంటున్నారు.



8వ వార్డులో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పంచ గ్రామాల

భూ సమస్యను పరిష్కరిస్తాం

భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి

సింహాచలం, మే 4 : పంచ గ్రామాల భూ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన 98వ వార్డు శివారు గ్రామం లండగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వ హయాంలో కోర్టుకు, దేవస్థానానికి ప్రత్యేక అఫిడివట్‌ను సమర్పించామని, సమస్యకు ప్రధాన కారణమైన పీఠాధిపతులను కూడా తమ నాయకుడు జగన్ ఒప్పించారని, న్యాయం స్థానం నుంచి అతి త్వరలోనే సరైన పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కోర్టు ద్వారా మాత్రమే సమస్య పరిష్కారం అవుతుంది తప్ప ముఖ్యమంత్రో లేదా ఎమ్మెల్యేనో చెప్తే కాదన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. తామే సమస్యను పరిష్కరిస్తామని ఎవరైనా చెబితే అది శున్య వాగ్దానం అవుతుందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు సింహాచలం దేవస్థానం ఆటంకం కలిగిస్తోందని, దాన్ని అధిగమించేందుకు అధికారంలోకి వచ్చాక మరోసారి దేవదాయ శాఖ మంత్రికి చెప్పి, ఇళ్ల మరమ్మతుకు జీవో తెచ్చినట్టే రోడ్లు, కాలువలు వంటి పనులకు ప్రత్యేక జీవో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకముందు లండగరువు నుంచి బైక్ ర్యాలీగా వార్డులోని శిడగం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, నాయకులు కర్రి అప్పలస్వామి, ఎర్ర వరంబాబు, ఎర్ర సత్తిబాబు, లంక సత్తిబాబు, బొట్టా శ్రీనివాస్, రచ్చా ఆనంద వర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైవీ సమక్షంలో చేరికలు

మధురవాడ : వైసీపీపై నమ్మకం ఉంచి కీలక సమయంలో పార్టీలోకి వస్తున్న వారికి సీఎం జగన్ భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తారని ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. మధురవాడ ఐటీ జంక్షన్ సమీపంలో శనివారం ఆనందపురం మండల టీడీపీ అధ్యక్షుడు బొద్దాపు శ్రీను, బొద్దాపు ప్రసాద్, పతివాడ శ్రీనివాస్ తదితరులు తమ అనుచరులతో కలిసి వైసీపీలో చేరారు.వారికి సుబ్బారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ పార్టీపై నమ్మకం ఉంచి చేరిన వారందరికీ సముచిత గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కాపునాడు అధ్యక్షుడు తోట రాజీవ్, యలమంచిలి సూర్యనారాయణ, ముత్తంశెట్టి సందీప్ పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదలకు మేలు

ఎండాడ : నవరత్నాలు పథకాల వల్ల పేదలకు ఎంతో మేలు జరిగిందని ముత్తంశెట్టి అన్నారు. 8వ వార్డు వరహగిరి నగర్, ఎండాడ, ఎస్సీకాలనీ, రాజీవ్‌నగర్, గణేష్‌నగర్, శాంతి నగర్‌లో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన మంచి పనుల వల్ల తాము ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీకి గతంలో వచ్చిన సీట్ల కంటే అధిక స్థానాలు రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అప్పారావు, చెన్నాదాస్, పోలిరెడ్డి, రాంబాబు, మాదు చంటి, బుజ్జి, బాలకృష్ణ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వైవీ సుబ్బారెడ్డి , ముత్తంశెట్టి శ్రీనివాసరావు



గంటా శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న రెడ్డిపల్లి గ్రామస్తులు



ప్రచార సభలో మాట్లాడుతున్న గంటా, పక్కన కోరాడ రాజబాబు, తదితరులు

రైతుల భూములపై జగన్ కన్ను

- భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- పద్మనాభంలో విస్తృతంగా ప్రచారం

పద్మనాభం/ పద్మనాభం రూరల్, మే 4 : రైతుల భూములపై సీఎం జగన్ కన్ను పడిందని, సమస్య వస్తే వారు కోర్టుకు కూడా వెళ్లలేని పరిస్థితి కల్పించారని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన శేరిఖండం, రెడ్డిపల్లి,మద్ది, పొట్నూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వ్యవసాయ భూముల్లో అన్యాయం జరిగితే కోర్టుకు కూడా వెళ్లలేని విధంగా జీవోలు తీసుకువచ్చారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే జీవోలను రద్దు చేసి ప్రజా రంజక పాలన అందిస్తామన్నారు. గత ఐదేళ్లగా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి లేదని, జగన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని, సమయానికి జీతాలు కూడా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జగన్‌కు ఓటు వేసి మరోసారి పొరపాటు చేయవద్దని కోరారు. వైసీపీ పాలనలో తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండరు ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పి దగా చేశారన్నారు. ఒక్క అవకాశం అని, యువతకు, మహిళలకు మాయ మాటలు చెప్పిన జగన్ ఐదేళ్లలో ఒక్కసారి కూడా డీఎస్సీ తీయలేదన్నారు. తాను మంత్రిగా ఉన్నపుడు మూడు సార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించానని గుర్తు చేశారు. మద్య నిషేధం విధిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా నాశిరకం మద్యం సరఫరా చేసి ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడానికి, అనారోగ్యం పాలుకావడానికి కారకులయ్యారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ అన్ని వర్గాల వారికి ప్రయోజనకరంగా ఉండేలా సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారన్నారు. దీని వల్ల అన్ని వర్గాలకు మేలు జరగడమే కాకుండా మహిళలకు ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు వారి ఆర్థిక స్వావలంబనకు బాసటగా నిలుస్తాయని తెలి పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఏర్పడిన టీడీపీ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు చదివినా ఏటా రూ.15 వేలు చొప్పున అందించనున్నట్టు తెలిపారు. ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏటా మూడుఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నట్టు చెప్పారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ. 3 వేలు జీవన భృతి అందిస్తామన్నారు. కాగా ఆయా గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గజమాలలు, పూలతో స్వాగతం పలికారు. మద్దిలో మొక్కజొన్నలతో తయారు చేసిన గజమాలను అలంకరించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ మాజీ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, వెంకటరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె. రమణ, భీమిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు, మాజీ ఎంపీపీలు లీలావతి, గోపీబాబు. కాళ్ల పద్మ, నగేష్‌కుమార్, నాయకులు నమ్మి వెంకటరావు. వాడపల్లి సురేష్, ఎం. నందీశ్వరరావు, బుగత శ్రీనివాసరావు, బుగత ప్రకాష్, పాల్గొన్నారు.



మద్దిలో గంటాకు మొక్కజొన్నలతో స్వాగతం

ఆనందపురం : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పక్కాగా అమలు కావాలంటే కూటమి అధికారంలోకి రావాల్సి ఉందని గంటా రవితేజ అన్నారు. శనివారం ఆయన తర్లువాడ, పందలపాక, పాలవలస పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా పంచాయతీల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మాటామంతి కలిపారు. వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగాలంటే ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాట్రాజు అప్పారావు, మజ్జి శ్రీను, మజ్జి రమేష్‌నాయుడు, పాండ్రంకి అప్పలరాజు, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే ప్రజా సంక్షేమం

తూర్పు నియోజకవర్గం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు

విశాలాక్షినగర్, మే 4 : అభివృద్ధి, సంక్షేమం కూటమితోనే సాధ్యమని తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శనివారం ఆయన 9వ వార్డు జోడుగుళ్లపాలెంలో ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి భవిత అని చెప్పారు. బీసీలంటే టీడీపీ అని, మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని తెలిపారు. కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సోదరుడు సిద్ధార్థ, టీడీపీ నాయకులు బుడుమూరి గోవింద్, అక్కరబోయిన రాంబాబు, వల్లూరి రమేష్ వేజెళ్ల సుబ్బరాజు, గరికిన నూకరాజు, మైలిపిల్లి శ్రీను, వీర్రాజు, బీజేపీ నాయకురాలు ఉమ్మడి సుజాత పాల్గొన్నారు.

ఆరిలోవ : చంద్రబాబునాయుడు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఆయన 11వ వార్డు ఇన్‌చార్జి రాగతి అచ్చుతరావు ఆధ్వర్యంలో పార్వతీనగర్, సుందరయ్య నగర్, టీఐసీ పాయింట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 11వ వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు, కార్యదర్శి పేపరు నాయుడు, 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, కృష్ణంరాజు, మూది అప్పారావు, రేఖా జ్యోతి, బీజేపీ నాయకులు మధుపాడ సన్యాసిరావు, జనసేన వార్డు అధ్యక్షుడు సరిపిల్లి రాము పాల్గొన్నారు.

సిరిపురం : తూర్పులో మళ్లీ వెలగపూడినే గెలిపించాలని ఆయన సతీమణి సుజన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె వైఎంసీఏ కిర్లంపూడి లేఅవుట్ ప్రాంతంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి కుటుంబ సభ్యులు పద్మజ, సీత, మాధురి, శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక, సుమ, పీతల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



కోడుగుల్లపాలెంలో ప్రచారం చేస్తున్న వెలగపూడి



వైఎంసీఏ కిర్లంపూడి లేఅవుట్ ప్రాంతంలో ప్రచారం చేస్తున్న సుజన

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఎంపీగా గెలిపించండి : కేఏ పాల్

సిరిపురం, మే 4 : స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం తనను ఎంపీగా గెలిపించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఎంపీ, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కేఏ పాల్ కోరారు. శనివారం ఆయన కేఏ పాల్ ఫంక్షన్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తానన్నారు. సీఎం జగన్ అదానికి గంగవరం పోర్టు చౌకగా కట్టబెట్టారని ఆరోపించారు. తాను గెలిస్తే పది రత్నాలు అమలు చేస్తానన్నారు. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తమ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని తెలిపారు. కాగా అంత కముందు తాను గెలిస్తే, ఏం చేస్తాను.. ఎలా అభివృద్ధి చేస్తానన్న విషయాలను డాక్యుమెంటరీ ద్వారా ప్రదర్శించారు.

ఓటు హక్కుపై అవగాహన

వెంకోజీపాలెం, మే 4 : సిరిపురం కూడలిలో ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, స్వీప్ సంయుక్తంగా ఓటు హక్కుపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సును ఏయూ రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ ప్రారంభించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

రైతు బజారును సందర్శించిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్

ఎంవీపీ కాలనీ, మే 4 : ఎంవీపీ కాలనీలోని రైతు బజారును మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రశాంతి శనివారం సందర్శించారు. బజారు ఆవరణలోని ఆర్గానిక్ స్టాళ్లను పరిశీలించి, అక్కడి ధరలు, నాణ్యత వంటి విషయాలపై ఆరా తీశారు. ఆమెతో పాటు ఆర్‌జేడీ సుధాకర్, డీడీఎం ఎర్రన్న, డీఏటీఎంఓ యాసిన్, ఈఓ ప్రసాద్ ఉన్నారు.

20 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

భీమునిపట్నం, మే 4 : పట్టణంలోని ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 25 వరకూ నిర్వహించనున్నట్టు ఆలయ ట్రస్టీలు కలిగొట్ల సూర్యనారాయణమూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. శనివారం వారు ఆలయ ఆవరణలో ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

బైక్ దగ్ధం.. తప్పిన ప్రమాదం

విశాలాక్షినగర్, మే 4 : జీవీఎంసీ 9వ వార్డు హనుమంతవాక జాతీయ రహదారి కూడలిలో పార్కింగ్ చేసిన బైక్ నుంచి మంటలు వచ్చి దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. హనుమంతవాక కూడలిలో పార్కింగ్ చేసిన బుల్లెట్ నుంచి పొగలు వచ్చి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బైక్ దగ్ధమైంది. ఎండల తీవ్రతకు బైక్ వేడెక్కి మంటలు వ్యాపించి ఉండవచ్చునని పలువురు పేర్కొన్నారు.

తొలివిడత చందనం అరగదీతకు శ్రీకారం

సింహాచలం, మే 4 : వరాహలక్ష్మీనృసింహ స్వామికి సమర్పించనున్న శ్రీచందనం తొలివిడత అరగదీతకు శనివారం శ్రీకారం చుట్టారు. వేకువ జామున ప్రభాత ఆరాధనల తరువాత ఆలయ బేడామండపంలో పద్మనిధి వద్ద ముందుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిలల వద్ద ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో పూజలు చేశారు. అనంతరం గంధపు చెక్కను శిరస్సున దాల్చి బేడా మండపం తిరువీధి జరిపి, అంతరాలయంలో స్వామివారి చెంతన ఉంచి విన్నపాలు చేశారు. తరువాత ముందుగా సిద్ధం చేసిన ప్రత్యేక శిలపై ప్రధానార్చకుడు నోటికి గుడ్డ చుట్టుకుని భక్తితో చందనం అరగదీతకు శ్రీకారం చుట్టారు. పద్దెనిమి సానలమీద (శిలలపై) ఆలయ నాల్గవ తరగతి సిబ్బంది స్నేహితులతో కలిసి తొలిరోజు 36 కిలోల శ్రీచందనపు ముద్దను అరగదీయగా స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి దాన్ని ఆలయ పద్మనిధి (భాండాగారం)లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకుడు రమణాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్, ఈఓ శ్రీనివాస మూర్తి, ఏఈఓ ఆనందకుమార్, పర్యవేక్షణాధికారి వెంకటరమణ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధికారి కొత్వాల్ నక్కాన సత్యారావు, ప్రత్యేక ఆహ్వానితులు, జిల్లా న్యాయమూర్తి అలపాటి గిరిధర్, మాజీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



చందనం అరగదీతను ప్రారంభిస్తున్న ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు

స్వర్ణ తాపడానికి ఎన్‌ఆర్‌ఐ వితరణ

వరాహలక్ష్మీనృసింహస్వామి కొలువుదీరిన ప్రహ్లాద హృదయ కుహరం పూర్తిగా స్వర్ణ తాపడం చేయించేందుకు ఎన్‌ఆర్‌ఐ ముందుకు వచ్చినట్టు ఈఓ తెలిపారు. నగరంలోని లాసెన్స్ బే కాలనీకి చెందిన కె. నంద, త్రిపుర దంపతులు అమెరికాలోని చికాగోలో వ్యాపార రీత్యా ఉంటున్నారు. వారు గతేడాది స్వామివారి అభిషేకానికి వినియోగించే సహస్రధార, ఇతర రజిత సామగ్రిని కానుకలుగా అందజేశారు. ప్రస్తుతం స్వామి కొలువుదీరిన ప్రహ్లాద హృదయ కుహరాన్ని పూర్తిగా స్వర్ణమయం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 24, టమాటా 22, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజ్ 24, క్యారేట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 150, బరబటి 32, ముల్లంగి 38, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 46, కీరదోస 30, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	470
విజయనగరం	474
శ్రీకాకుళం	474

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 125
ఫారం ధర	-- 145
విత్ స్కిన్	-- 260
స్కిన్‌లెస్	-- 270



సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

పెదజాలారిపేటను అభివృద్ధి చేస్తా

తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ

పెదవాల్తేరు, మే 4 : తనకు ఒక్క అవకాశం ఇస్తే పెదజాలారిపేటను అభివృద్ధి చేస్తానని తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి 19వ వార్డు పెదజాలారిపేటలో వైసీపీ నాయకుడు జీవీ రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. పెదజాలారిపేటలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, ఆలయాలు, కల్యాణ మండపాలు నిర్మించామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వైద్య, విద్య రంగాల్లో ఎన్నో మార్పులు జరిగాయని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, ఎస్సీ సెల్ జోన్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, వాసుపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే 20వ వార్డు కాగితాలవారి వీధి కుటుంబ సభ్యులతో ఎంవీవీ శనివారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మీ సురేష్, కాగితాల కుటుంబ సభ్యులు రాంబాబు, సత్యనారాయణ, లక్ష్మణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవలోని టీఐసీ పాయింట్ సమీపంలో ఉన్న విజేత స్కూల్ వ్యవస్థాపకుడు, ప్రిన్సిపాల్ ఏటూరి చిట్టి శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కటుంబ సభ్యులను ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పరామర్శించి, ఓదార్చారు.అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అయనతో పాటు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, అల్లంపల్లి రాజబాబు, గ్రామ పెద్ద శేషయ్య, తదితరులు ఉన్నారు.

కూటమి మేనిఫెస్టోపై బ్రాహ్మణుల హర్షం

సింహాచలం, మే 4 : రాష్ట్రంలోని బ్రాహ్మణ సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కూటమి మేనిఫెస్టో ఉందని విశాఖ పార్లమెంటు బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ గణేష్ అన్నారు. బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం గోశాల కూడలిలోని ఎస్ఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బ్రాహ్మణ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనిఫెస్టో ప్రకారం ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం లభిస్తుందన్నారు. నిరుద్యోగ బ్రాహ్మణ యువకులకు ప్రతి నెలా రూ. 3 వేల నిరుద్యోగ భృతి, పురోహితులను, వంట బ్రాహ్మణులను కుల వృత్తులుగా గుర్తించడం, ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక భవన నిర్మాణం వంటి పలు నిర్ణయాలు బ్రాహ్మణ సమాజానికి ఎంతోమేలు చేస్తాయని ఆయన చెప్పారు.

ఉద్యోగులు ఓటు ఇలా వేయాలి

మీకు తెలుసా!

పోస్టల్ బ్యాలెట్ వినియోగించే ఉద్యోగులు ఓటుకు రెండు గీతల మధ్య టిక్ పెట్టాలి. లేకపోతే దాన్ని పరిగణనలోకి తీసుకోరు. గత ఎన్నికల్లో అధిక శాతం పోస్టల్ బ్యాలెట్లు ఈవిధంగానే లెక్కింపునకు నోచుకోలేదు. పై అభ్యర్థి పేరుకు గాని కింద ఉన్న అభ్యర్థి పేరుకు గాని తగలకుండా టిక్ చేయాలి. రెండు గీతల మధ్య రైట్ మార్క్ చేస్తేనే దాన్ని లెక్కింపునకు తీసుకుంటారు. ● ఆరిలోవ

ఒక్క చాన్స్‌కే... చుక్కలు చూపించారు

జగన్ ఐదేళ్ల పాలనపై అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి

- కుడి చేత్తో పది ఇచ్చి... ఎడమచేత్తో వంద లాక్కొన్నారనే భావనే
- ఇసుక సమస్యతో పనులు దొరకడం లేదంటున్న భవన నిర్మాణ కార్మికులు
- ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు, చేతివృత్తిదారులు, కాంట్రాక్టర్లు...అన్ని వర్గాల్లోనూ ఆగ్రహం

రోజువారీ కూలీ నుంచి ప్రభుత్వ ఉద్యోగి వరకూ... అందరిలోనూ అదే భావన



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఒకే ఒక్క చాన్స్' అంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఎన్నికల్లో చేసిన ప్రచారానికి అండగా నిలబడి అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలకు... ఐదేళ్లలో ఆయన చుక్కలు చూపించారు. ఆలోచనా రహిత నిర్ణయాలతో రోజువారీ కూలీల మొదలు ప్రభుత్వ ఉద్యోగుల వరకూ అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేశారు. గడిచిన ఐదేళ్లలో జీవన స్థితిగతుల్లో మార్పులు రాకపోగా, ఇంకా దుర్భరంగా మారాయని పలువురు వాపోతున్నారు.

పాలనపై తీవ్ర అసంతృప్తి

వైసీపీ పాలనపై ఏ వర్గాన్ని కదిపినా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉద్యోగులు ఒక భాగం. అటువంటి ఉద్యోగులే ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లోనూ తీవ్ర అన్యాయం చేశారంటున్నారు. గడిచిన ఎన్నికల్లో సీఎం జగన్ అధికారంలోకి రావాలని బలంగా కోరుకున్న ప్రభుత్వ ఉద్యోగులంతా ఇప్పుడు వ్యతిరేకంగా ఉన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీతాలు కూడా సకాలంలో ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. అలాగే అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు చేస్తామంటూ ఇచ్చిన హామీని జగన్ పూర్తిగా విస్మరించారని గుర్తుచేస్తున్నారు. వేలాది మంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించ కుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోం దన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.

ఇక, ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలకంగా వ్యవహరించిన మరో వర్గం భవన నిర్మాణ కార్మికులు. దాదాపు గడిచిన ఎన్నికల్లో వీరంతా వైసీపీ అధినేత జగన్ అధికారంలోకి రావాలని బలంగా కోరుకున్నారు. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత నూతన ఇసుక విధానం కారణంగా ధర పెరగడంతో పాటు కొరత రావడంతో నిర్మాణ రంగం కుదేలైపోయింది. గడిచిన ఐదేళ్లలో నిర్మాణ రంగంలో పనులు నత్తనడకన సాగుతుండడంతో భవన నిర్మాణ రంగ కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆటో డ్రైవర్లు కూడా గడిచిన ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషిచేశారు. ఏడాదికి పది వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నా...అంతకు రెండు, మూడు రెట్లు అధికంగా పెనాల్టీలు, చలానాలు పేరుతో ఈ ప్రభుత్వం దోచుకుంటోందని ఆటో డ్రైవర్ రాజేశ్వరరావు వాపోయారు. 15 ఏళ్లుగా ఆటో నడుపుతున్నానని, తానెప్పుడూ ఐదేళ్లలో కట్టినంతగా చలానాలు చెల్లించలేదని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు జెల్ల

వైసీపీ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయిన మరో వర్గం నిరుద్యోగులు. గడిచిన ఐదేళ్లలో తమకు వైసీపీ సర్కారు తీరని అన్యాయం చేసిందని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, ప్రభుత్వ శాఖల్లో వేలాదిగా ఉన్న ఖాళీలు భర్తీ చేస్తానంటూ...నమ్మించి సీఎం జగన్ నట్టేట ముంచాడని నిరుద్యోగులు వాపోతున్నారు. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని, ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఇచ్చిన పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియను పూర్తి కూడా చేయలేకపోయారని జ్ఞానేంద్ర అనే నిరుద్యోగి వాపోయాడు. ఉమ్మడి విశాఖ జిల్లాలో కనీసం రెండు లక్షల మంది నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఆశగా ఎదురు చూశారని, వారి ఆశలపై జగన్ నీళ్లు చల్లారని పలువురు స్నేహలత అనే డీఎస్సీ అభ్యర్థి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

చేతి వృత్తులకు ఏదీ సాయం..?

గతంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందేందుకు అనుగుణంగా యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చేవారు. ఈ రుణాలతో డెయిరీ ఫామ్, కోళ్ల ఫారాలు, చిరు దుకాణాలు, ఆయిల్ మిల్స్, ఇతర పరిశ్రమలు ఏర్పాటుచేసుకుని వారు ఉపాధి పొందడంతోపాటు...నలుగురికి ఉపాధి కల్పించేవారు. కానీ, గడిచిన ఐదేళ్లలో చేతి వృత్తులకు, ఆయా వర్గాలకు సాయాన్ని అందించకపోవడంతో వారంతా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం లేకుండా పోయింది. చేతి వృత్తులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టలేదని రజకుడు అప్పారావు ఆవేదన వ్యక్తంచేశారు. తానూ ఈ వృత్తిని వదల్లేక చేస్తున్నానని పేర్కొన్నాడు.

ఆర్థిక భారం మోపిన జగన్..

గడిచిన ఐదేళ్లుగా సీఎం జగన్ బటన్ నొక్కుడుతోనే ప్రభుత్వాన్ని నడిపారు. కుడి చేత్తో పది ఇచ్చి..ఎడమ చేత్తో వంద లాగేసినట్టుగా పాలన సాగిందన్న భావనను ఆయా వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. నిత్యావసర సరకులు, విద్యుత్ చార్జీలు ఆర్థికంగా భారంగా మారాయని పలువురు పేర్కొంటున్నారు. గతంలో పోలిస్తే సాధారణ, మధ్య తరగతి కి చెందిన ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం రూ.3,000 నుంచి రూ. 8,000 వరకు భారం అదనంగా పెరిగిందని పేర్కొంటున్నారు. విద్యుత్ చార్జీలు సంగతి సరే సరి. గతంలో రూ.250 విద్యుత్ బిల్లు వస్తే..జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రెండు, మూడు రెట్లు బిల్లులు పెరిగిపోయాయని రామారావు అనే ప్రైవేటు ఉద్యోగి వెల్లడించాడు.

కాంట్రాక్టర్లదీ ఇదే బాధ..

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారులు కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా చితికిపో యారు. కోట్లాది రూపాయల బిల్లులను ఈ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఒక్క విశాఖ జిల్లాకు సంబంధించి సుమారు మూడు వేల కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు చెబు తున్నారు. ఆయా పనులు చేసిన వందలాది మంది కాంట్రాక్టర్లు ఆర్థికంగా చితికిపోయారు. బిల్లులు క్లియర్ చేయించుకోవడానికి ప్రభుత్వ పెద్దలు, అధికారులు చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని వారంతా వాపోతున్నారు.

ఇంటిని గుల్ల చేస్తున్న మద్యం

వైసీపీ సర్కార్ వల్ల పొందిన లబ్ధి పొందిన కుటుంబాలు కంటే..జగన్ తీసుకువచ్చిన నాసిరకం మద్యంతో నాశనమైన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం రేట్లను జగన్ ప్రభుత్వం భారీగా పెంచేసింది. ఈ పెరిగిన ధరలతో ఆర్థికంగా ఆయా కుటుంబాలు నష్టపోవడమే కాకుండా..నాసిరకం మద్యంతో ఎంతో మంది తీవ్ర అనా రోగ్యాలకు గురయ్యారు. డబ్బుతోపాటు ఆరోగ్యమూ పోయిందని, నాసిరకం మద్యం ఎంత తాగినా మత్తు వచ్చేది కాదని, తాగుతున్న కొద్దీ తాగాలని పిస్తూ ఉంటుందని రాజు అనే కూలీ పేర్కొన్నాడు. నాసిరకం మందును తెచ్చి.. మందుబాబులు జీవితాలను నాశనం చేశాడని పేర్కొన్నాడు.

ఆదాయం కంటే ఖర్చులు అధికమయ్యాయి



హమాలీల పరిస్థితి దారుణంగా మారింది. ఏళ్ల తరబడి ఇదే వృత్తిని నమ్ముకుని ఉన్నా...కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం కూడా రావడం లేదు. ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు కష్టపడితే రూ.600 కూలీ రావడం కూడా కష్టమవుతోంది. మరోపక్క, ఇంటి అద్దె, కరెంట్ చార్జీలు, పెట్రోల్ ధరలు అన్నీ పెరిగిపోయాయి. స్కూల్ ఫీజులు, నిత్యావసర సరకుల ధరలతో అల్లాడుతున్నాం. చాలీ,చాలని రోజువారీ ఆదాయంతో ఇంటి నడపడం కష్టమవుతోంది. గడిచిన మూడేళ్ల నుంచి చేసేందుకు పని కూడా పెద్దగా దొరకడం లేదు. ఏళ్ల నుంచి నమ్ముకుని వృత్తిని వదులుకోలేకపోతున్నాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా భరిస్తున్నాం. ప్రభుత్వం మా లాంటి వారిని ఆదుకోవాలి. సరైన కూలీ లభించేలా చర్యలు తీసుకోవాలి.

- **పారిసిరెడ్డి అప్పలరాజు,** హమాలీ మేస్త్రీ

ఇచ్చింది ఈతకాయ-తీసుకున్నది తాటికాయ



వైసీపీ పాలనలో వాహనమిత్ర ద్వారా నాలుగేళ్లు రూ.10 వేలు చొప్పున ఇచ్చింది. ఐదో ఏడాది ఇవ్వలేదు. కానీ చాటుగా ఫొటోలు తీసి జరిమానాల రూపంలో రూ.135, 335, 1035, 1135 చొప్పున ప్రతి ఆటోడ్రైవర్ వద్ద వసూలు చేయించింది. ఇక రోడ్లు అధ్వానంగా తయారవ్వడంతో పలుమార్లు ఆటోలు మరమ్మతులకు గురయ్యేవి. ఆ ఖర్చులు అదనం. అదేవిధంగా మొదటి ఏడాది 'వాహనమిత్ర' డబ్బు అందుకున్న అనేకమంది పేర్లు రెండో ఏడాది జాబితాల్లో లేవు. ఏవో సాకులు చూపించి సుమారు 25 శాతం మందిని పక్కనపెట్టేశారు. ఆటో డ్రైవర్లకు పలు రాయితీలను ఇస్తామన్న ప్రకటనలు కార్యారూపం దాల్చలేదు. ఆటోడ్రైవర్ల సమస్యలపై పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా చర్యలు శూన్యం. మొత్తమ్మీద చూస్తే వైసీపీ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఈతకాయ ఇచ్చి తాటికాయ తీసుకున్నట్టుగా వ్యవహరించింది.

- **కె.సూరిబాబు,** ఆటో డ్రైవర్, గాజువాక

పనులు దొరకడం లేదు



గడిచిన 20 ఏళ్ల నుంచి వుడ్ వర్కర్‌గా పనిచేస్తున్నా. పనికి వెళితే రోజుకు వేయి రూపాయలు వస్తుంది. గతంలో నెలలో కనీసం 25 రోజులు పని దొరికేది. గడిచిన కొన్నాళ్ల నుంచి పనిచేద్దామన్నా దొరకడం లేదు. పనులు పూర్తిగా తగ్గిపోయాయి. ఇసుక, సిమెంట్, ఇతర ధరలు పెరిగిపోవడంతో నిర్మాణ రంగంలో పనులు నిలిచిపోయాయి. దీంతో మాకూ పని దొరకడం లేదు. రెండు, మూడు రోజులు కూడా పని దొరకడం లేదు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా. పెరిగిన చార్జీలు, నిత్యావసర సరకుల ధరలతో కుటుంబాన్ని నెట్టుకురావడం కష్టమవుతోంది. ప్రతినెలా అప్పులు చేస్తున్నా. గతంలో నెలకు రూ.25 వేలు ఆదాయం వస్తే..ఖర్చులన్నీ పోను ఐదారు వేలు మిగిలేవి. ఇప్పుడు ఆదాయం లేకపోగా, ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూపాయి ఆదాయం లేదు. పెరిగిన ధరలతో గతంతో పోలిస్తే నెలకు అదనంగా నాలుగు వేలు ఖర్చు అవుతోంది. ఇంటి అద్దె, ఇతర ఖర్చులతో కలిపి నెలకు రూ.17 వేలు అవసరం అవుతోంది.

- **సీహెచ్ శ్రీనివాసరావు,** వుడ్ వర్కర్

చుక్కలు కనిపిస్తున్నాయి.. ఘోరంగా పరిస్థితి



గడిచిన ఐదేళ్లుగా ఆర్థికంగా చితికిపోయాం. పెరిగిన రేట్లుతో నెలకు రూ.4 వేలు వరకు అదనపు భారం పెరిగింది. పెయింటింగ్ పనికి వెళితే రూ.700 వరకు వస్తుంది. పాత ఇళ్లకు ఏమైనా పెయింటింగ్ వర్క్స్ ఉంటే వేస్తున్నాం. కొత్త భవనాల పనులు ఏడాదిలో 20కు మించి దొరకడం లేదు. గతంలో పదుల సంఖ్యలో కొత్త భవనాల పెయింటింగ్ వర్క్ చేయడానికి పనులు లభించేవి. పెరిగిన రేట్లతో పనికి వెళ్లినప్పుడు బయట భోజనం కూడా చేయలేని పరిస్థితి. గతంలో అన్నా క్యాంటీన్ ఉంటే అక్కడే తినేసేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. ప్రతిరోజూ పని కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి. చేతిలో నైపుణ్యం ఉండి కూడా పని దొరకడం లేకపోవడం దారుణం. జగన్ వచ్చి ఏదో చేస్తాడనుకుంటే.. మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పనుల్లేకుండా చేశాడు. ఎవరికి చెప్పుకోవాలో కూడా మా బాధ తెలియడం లేదు.

- **టి.ఉదయ్,** పెయింటింగ్ వర్కర్

స్వర్ణకారులకు అన్యాయం



ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం స్వర్ణకారులకు, విశ్వబ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం చేసింది. ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లేకపోడంతో ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్వర్ణకారులను అన్ని విధాలుగా ఆదుకున్నారు. ఆదరణ పథకంలో భాగంగా గోల్డ్ వైర్లు (తీగలు) చేసే మెషిన్లు, ఉంగరాలు సైజ్ చేసే మెషిన్లు, రేకులు తీసే మెషిన్లు అందించారు. సబ్సిడీతో కూడిన రుణాలను అందించి ఆర్థికంగా చేయూతనిచ్చారు. జిల్లావ్యాప్తంగా 40 వేల మంది స్వర్ణకారులు చేసేందుకు పనులు లేక వృత్తికి దూరమయ్యారు. ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకునేందుకు కనీస చర్యలను చేపట్టలేదు. స్వర్ణకారులకు ఇచ్చిన అనేక హామీలను జగన్ ప్రభుత్వం విస్మరించింది.

- **పక్కి కొండబాబు,** రాష్ట్ర స్వర్ణకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్


బరిలో ఆరుగురే...

- చోడవరం అసెంబ్లీ సెగ్మెంట్ రికార్డు
- రాష్ట్రంలో అతి తక్కువ అభ్యర్థులు పోటీలో ఉన్న నియోజకవర్గంగా గుర్తింపు

రాష్ట్రం మొత్తం మీద అతి తక్కువగా ఆరుగురు అభ్యర్థులు మాత్రమే బరిలో ఉన్న నియోజకవర్గంగా చోడవరం రికార్డు సృష్టించింది. ఈ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, వైసీపీ అభ్యర్థిగా కరణం ధర్మశ్రీ, కాంగ్రెస్ అభ్యర్థిగా జగతా శ్రీనివాసరావు, బీఎస్పీ అభ్యర్థిగా వేగి మహలక్ష్మినాయుడు, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అభ్యర్థిగా సవరాల గణేష్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పేరిచర్ల వివేకరాజులు బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ప్రధాన టీడీపీ, వైసీపీలకు డమ్మీలుగా వేసిన ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్క్రూటినీలో తిరస్కరించడంతో, కేవలం ఆరుగురు మాత్రమే రంగంలో మిగిలారు. చోడవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో తొమ్మిది మంది పోటీలో ఉండగా, ఈసారి ఆ సంఖ్య ఆరుకు తగ్గిపోయింది. గత ఎన్నికల్లో ముగ్గురు ఇండిపెండెంట్లు పోటీలో ఉండగా, ఈసారి కేవలం ఒక్కరే బరిలో ఉన్నారు. ● చోడవరం

మద్రాస్ ప్రెసిడెన్సీలో ఎమ్మెల్యేగా కొయ్యూరు ప్రాంత వాసి

- 1937లో భద్రాచలం నియోజకవర్గం నుంచి పెద్దిపడాల్ ఎన్నిక



పనసల పెద్దిపడాల్

మన్యం పితూరీలో పాల్గొన్నందుకు మండలంలో పెదమాకవరానికి చెందిన పనసల పెద్దిపడాల్ రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష అనుభవించారు. అనంతరం 1937లో మద్రాస్ ప్రెసిడెన్సీ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా భద్రాచలం నుంచి పెద్దిపడాల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పెద్దిపడాల్ అప్పటి గూడెం ముఠాకు చెందిన మాకవరం (ప్రస్తుతం కొయ్యూరు మండలంలో చేరిన పెద మాకవరం) భూస్వామి. ఆయనకు 1922-24 మధ్య జరిగిన అల్లూరి మన్యం పితూరీలో పాల్గొన్నందుకు రెండు సంవత్సరాలు కారాగార శిక్ష పడింది. ఆయన ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్‌కు వెళ్లడంతో శిక్ష రద్దయ్యింది. అనంతరం పెద్దిపడాల్ శరభన్నపాలేనికి మకాం మార్చారు. బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం మొత్తం 11 ప్రావిన్సులకు 1937లో ఎన్నికలు నిర్వహించగా జస్టిస్, కాంగ్రెస్‌లు పోటీ చేశాయి. మద్రాస్ ప్రెసిడెన్సీలో గల భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం నుంచి సాలూరు వరకూ ఉండేది. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పనసల పెద్దిపడాల్ (గిరిజన భగత తెగ) పోటీ చేసి గెలుపొందారు. అప్పటి మద్రాస్ ప్రావిన్సీకు ముఖ్యమంత్రిగా చక్రవర్తి రాజగోపాలాచారి అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధంలో భారత దేశ ప్రమేయానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ సభ్యులంతా రాజీనామా చేశారు. అయితే రాజీనామాకు కొద్ది నెలల ముందే పెద్దిపడాల్ పదవిలో ఉండగానే చనిపోయారు. పెద్దిపడాల్ తమ్ముడు కొడుకు పనసల బోడయ్యపడాల్ శరభన్నపాలెం సర్పంచ్‌గా, కొయ్యూరు సమితి ఉపాధ్యక్షులుగా పని చేశారు. 1967లో చింతపల్లి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. పనసల పెద్దిపడాల్ చెల్లెలి మనమడు మెట్టడం వీరవెంకటసత్యనారాయణ (ఎంవీవీ సత్యనారాయణ) రెండు పర్యాయాలు చింతపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. ● కొయ్యూరు

పార్టీ ఇచ్చిన జెండాలు.. రెండు వాహనాలు!

నాటి ఎన్నికల్లో అవే ప్రచార సాధనాలు



[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

- మా రోజుల్లో డబ్బుతో రాజకీయాలు చేయలేదు
- ప్రజాసేవకే అంకితమయ్యే నేతలుండేవారు
- భీమిలి మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డీపీ అప్పల నరసింహరాజు

పార్టీ అందించిన జెండాలు, సమకూర్చిన రెండు వాహనాలు... ఇవే ఎన్నికల్లో ప్రచారానికి ప్రధాన ఆధారం. డబ్బు లేదు... భారీ ర్యాలీలు... హంగూ ఆర్భాటాలు లేవు... సాదా సీదాగా గ్రామలన్నీ తిరిగి... ఓటు అడగడమే తెలుసు... గెలిస్తే ఏం చేస్తామో... సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపిస్తామో వివరించి చెప్పడమే మాకు తెలిసిన రాజకీయం. డబ్బు, ఇతర స్వార్థపూరిత ఆలోచనలే లేవు. కేవలం ప్రజా సేవకే అంకితమయ్యేలా అప్పటి నేతలు ఉండేవారని చెబుతున్నారు భీమిలి మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డీపీ అప్పల నరసింహరాజు. అప్పటి, ఇప్పటి ఎన్నికలపై తన మనసులోని భావాలను పంచుకున్నారు.

స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పనిచేసిన గాంధీ, నెహ్రూ వంటి నాయకులు మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలన్న స్ఫూర్తితో పనిచేశారు. స్వాతంత్ర్యానంతర కాలంలో ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చి ప్రజాహితం కోసం పనిచేశారు. ఆ కోవలో విజయనగరం సంస్థానాధీశుడు డాక్టర్ పీవీజీ రాజు ప్రముఖంగా నిలుస్తారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ప్రజా శ్రేయస్సు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశారు. భీమిలి ఎమ్మెల్యేగా పనిచేసిన పీవీజీ రాజు నుంచి ఆనందగజపతిరాజు వరకు నాటి ప్రజాప్రతినిధులకు ఎలాంటి వ్యాపారాలు లేవు. వారి తరువాత నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన నాకు కూడా వ్యాపారాలు లేవన్నారు. ప్రజలకు సేవ చేయడానికే వచ్చామన్న భావన ఉండేది. గ్రామాల్లో పర్యటించినప్పుడు ఎవరైనా తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే దానికి అవసరమైన తెల్ల కాగితాలు కూడా వెంట తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది. ప్రజలు నేరుగా ప్రజాప్రతినిధులను కలిసి సమస్యలను వివరించేవారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతికాలంలోనే అధికారం చేపట్టిన నందమూరి తారక రామారావు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, బోరుబావుల ఏర్పాటు, విద్యుత్ సదుపాయం, గురుకుల పాఠశాలల స్థాపన వంటి సౌకర్యాలు కల్పించారు. ఆయన హయాంలో భీమిలి ఎమ్మెల్యేగా పనిచేయడం గర్వకారణం. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే డైట్ కళాశాల, మహిళా పాలిటెక్నిక్, బాలికల గురుకుల పాఠశాల, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశాం. ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వద్దకు వెళ్లి సమస్యలు విన్నవిస్తే వెంటనే నిధులు మంజూరు చేసేవారు. గతంలో ప్రతిపక్షాలు, నాయకులపై వ్యక్తిగత విమర్శలు, దూషణలు ఉండేవి కాదు. ప్రస్తుతం ఎన్నికల్లో వ్యాపారులు, ఇతర రకాల వారు పోటీ చేస్తున్నారు. ప్రచార వ్యయం భారీగా పెరిగింది. ఆరోపణల స్థాయి పెరిగిపోయి, అభివృద్ధి కనిపించకుండా పోయింది. డబ్బుతో కూడిన రాజకీయాల కారణంగా స్థోమత ఉన్నవారే అభ్యర్థవుతున్నారు. ● పద్మనాభం

జంపింగ్...జపాంగ్స్!



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఈ ఎన్నికలు చాలా విచిత్రంగా ఉన్నాయి. మొన్నటి వరకు ఏ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో స్పష్టంగా అందరికీ తెలుసు. ఫలానా అంటే..ఏ పార్టీయో చెప్పగలిగే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలా లేదు. చాలా మంది పార్టీలు మారిపోతున్నారు. ఎప్పుడు..ఎవరు..ఎందుకు మారుతున్నారో తెలియడం లేదు. మెడలో కండువా చూసి, పక్కనున్న పెద్ద నాయకుడిని చూసి..'ఓహో..! సారు.. పార్టీ మారిపోయారన్న మాట' అని అనుకోవలసి వస్తోంది. ఎమ్మెల్యే టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసి ఇక రాదని నిర్ధారించుకున్నాక పలువురు ఇతర పార్టీల్లోకి మారిపోతున్నారు. మరికొందరు ఒక పార్టీ తరఫున గెలిచి, వేరే పార్టీతో నాలుగున్నరేళ్లు అంట కాగి...ఇప్పుడు మళ్లీ గెలిచిన పార్టీలోకే వస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వారిని కూడా మళ్లీ చేర్చుకుంటున్నారు. అనేక మంది కార్పొరేటర్లది ఇదే పరిస్థితి. రాజకీయ అవసరాలు మరి అని అనుకోవలసి వస్తోంది.

ఓటరు మాట

పని చేయాలన్న తపన ఉండాలి



ప్రజలకోసం పనిచేయాలన్న తపన ఉన్న నాయకులకు అవకాశం ఇవ్వాలి. సరికొత్తగా ఆలోచించే నేతలను ఎన్నుకుందాం. నాయకుడి ఆలోచనలు, గుణగణాలు, నేర చరిత్ర, వంటి అంశాలన్నీ గుర్తించాలి. పోటీ చేసే అభ్యర్థుల్లో ఎవరు మంచివారు, ప్రజలకు దగ్గరగా ఉంటారు, సత్వరమే సమస్యలు పరిష్కరించగలుగుతారో గుర్తించి ఓటువేయాలి.

- గంద్రేటి సాయికుమార్, గోపాలపట్నం

బూతులు మాట్లాడేవారిని దూరం పెట్టాలి



చట్టసభల్లో వ్యక్తిగత దూషణలకు పాల్పడే వారిని, ఎదుట వారిని కించి పరిచే వ్యాఖ్యలు చేసేవారిని, బూతులు మాట్లాడేవారిని దూరం పెట్టాలి. సమస్యలపై గళమెత్తని వారిని ఎన్నుకంటే బతుకులు బుగ్గిపాలవుతాయి. ఇలాంటి వారిని తమ తిరస్కరించి, ప్రజాసమస్యలపై గళం విప్పగలిగే సామర్థ్యం ఉన్నవారికి ఓటు వేద్దాం. - శ్రీనివాసరాజు, భీమిలి

సంపద సృష్టించే నాయకుడు కావాలి



రాష్ట్రంలో సంపద సృష్టించి అభివృద్ధి చేయగలిగిన నాయకుడు కావాలి. వనరులను ఉపయోగించుకొని, మానవ వనరులను వినియోగించుకోవాలనే తపన ఉన్న నేతకు అధికారమిస్తేనే భవిష్యత్తు. సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించే వారికిని అధికారంలోనికి తేవాలి. ఓటర్లు బాగా ఆలోచించి ఓటు వేయాలి. - ఈఎస్ మాధవన్, రామ్‌నగర్

ఆర్థిక నేరగాళ్లకు అవకాశం ఇవ్వొద్దు



ఆర్థిక నేరగాళ్లు, దుర్మార్గులు, అవినీతి పరులు పాలకులైతే రాష్ట్ర భవిష్యత్తు నాశనమవుతుంది. రాజ్యాంగ బద్ధంగా డుచుకునే నేతలే అవసరం. అనుభవం ఉన్న వారితో సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది. ఆస్తులు పోగుచేయడం, అడ్డదారిలో దోపిడీ చేసేవారిని ఓటుద్వారా తిరస్కరించాలి.

- కొత్తపల్లి బంగార్రాజు, గాజువాక

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుంటున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243